జెన్ జీ దెబ్బకు
కూలిన మరో సర్కార్



7

కాక్రోచ్‌ల శాంతి, మోదీ హింస!

5

వార్తసంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు...

Published From : Rangareddy VOLUME : 01 Issue : 309 Tuesday, 27-10-2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

Hyderabad, Mahbubnagar, Medak, Nalgonda, Nizamabad, Adilabad, Karimnagar, Warangal, Khammam, Bhadradri Kothagudem , Mahabubabad, Medchal–Malkajgiri, Yadadri Bhuvanagiri, Suryapet, Siddipet

మర్రి జ్యువెలర్స్ కోసం బస్టాప్ మార్పు..

విద్యార్థుల కష్టాలు అధికారులకు పట్టవా?

- ఏళ్ల తరబడి ఉన్న చైతన్యపురి బస్టాప్ తొలగింపు.. 300--500 మీటర్ల దూరానికి తరలింపు
- పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు అదనపు నడక.. నిర్ణయం తీసుకున్నది ఆర్టీసీనా? ట్రాఫిక్ పోలీసులా?

మెట్రో స్టేషన్ కు సమీపంలో మార్చిన బస్ స్టాప్ దృశ్యం

పాత బస్ స్టాప్ వెనుక నూతనంగా ప్రారంభమైన మర్రి జ్యువెలర్స్..

వార్తసంధ్య । హైదరాబాద్ ।అక్టోబర్ 25:
ప్రజల అవసరాలు అధికారులకు పట్టవా? సామాన్యుల వినతులకు స్పందించని యంత్రాంగం.. బస్టాప్ మార్పు విషయంలో మాత్రం ఎందుకింత వేగం? చైతన్యపురిలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న బస్టాప్‌ను తొలగించి, సుమారు 300 నుంచి 500 మీటర్ల దూరంలోని చైతన్యపురి మెట్రో స్టేషన్ సమీపానికి తరలించడంపై ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్పు వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మహిళలు, వృద్ధులు అదనపు దూరం నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు ఈ నిర్ణయం వెనుక కారణమేంటి? ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా బస్టాప్‌ను మార్చాల్సిన అవసరం ఏమొచ్చింది? అన్న ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

విద్యార్థులకు అదనపు నడక.. పట్టించుకునే వారేరీ?

చైతన్యపురి నుంచి దిల్‌సుఖ్‌నగర్ మధ్య ప్రాంతంలో అనేక పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఇతర విద్యాసంస్థలు, శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. వీటికి వెళ్లే విద్యార్థులు, ఉద్యోగార్థులు, రోజువారీ ప్రయాణికులకు పాత బస్టాప్ ఎంతో ఉపయోగకరంగా ఉండేది. ప్రతిరోజూ బస్సుల కోసం ఈ ప్రాంతాన్ని ఆశ్రయించే ప్రయాణికులకు అందుబాటులో ఉన్న బస్టాప్‌ను తొలగించడంతో, ఇప్పుడు వారు మరో 300 నుంచి 500 మీటర్ల వరకు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు.
ముఖ్యంగా ఉదయం కళాశాలలకు వెళ్లే సమయంలో, సాయంత్రం తిరిగి వచ్చే వేళ విద్యార్థులు ఎదుర్కొనే ఇబ్బందులను అధికారులు పరిగణనలోకి తీసుకున్నారా? తరగతులకు ఆలస్యం కాకుండా వెళ్లాల్సిన విద్యార్థులు, ఉద్యోగాల కోసం

-మిగతా 2 లో

బస్టాపు షెల్టను పూర్తిగా తొలగించిన, ఖాళీగా కనిపిస్తున్న ఫుట్పాత్ దృశ్యం

రక్షణ రంగానికి రూ.2.12 లక్షల కోట్ల బలం!

- భారీ సైనిక కొనుగోళ్లకు రక్షణ కొనుగోళ్ల మండలి ఆమోదం
- రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన కీలక నిర్ణయం
- 82 శాతం కొనుగోళ్లు దేశీయ పరిశ్రమల నుంచే
- సైన్యానికి అత్యాధునిక హెలికాప్టర్లు, కామికాజ్ డ్రోన్లు
- నౌకాదళం, వాయుసేన సామర్థ్యం పెంపునకు ప్రాధాన్యం

02

తుమ్మిడిహెట్టికి మహారాష్ట్ర సానుకూలం!

152 మీటర్ల బ్యారేజీ ప్రతిపాదనపై మహారాష్ట్ర సానుకూల స్పందన

- ముంబైలో రేవంత్‌రెడ్డి, ఫడ్నవీస్ కీలక భేటీ
- 148 మీటర్ల ఒప్పందాన్ని పునఃపరిశీలించేందుకు మహారాష్ట్ర సుముఖం
- ముంపు భూములకు పూర్తి పరిహారం చెల్లిస్తామన్న తెలంగాణ
- బ్యారేజీ ఎత్తు, నీటి లభ్యతపై సంయుక్త అధికారుల కమిటీ
- సాంకేతిక, పర్యావరణ అంశాల పరిశీలన తర్వాతే తుది నిర్ణయం
- ఆదిలాబాద్ గిరిజనుల అభివృద్ధికి ప్రాజెక్టు కీలకమన్న సీఎం
- రెండు రాష్ట్రాల మధ్య వారధిగా తుమ్మిడిహెట్టి నిలుస్తుందని వెల్లడి

తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణంపై తెలంగాణ, మహారాష్ట్ర మధ్య కీలక చర్చలు జరిగాయి. ముంబైలో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. బ్యారేజీ ఎత్తును 148 నుంచి 152 మీటర్లకు పెంచాలని కోరారు. ఈ ప్రతిపాదనను పరిశీలించేందుకు ఫడ్నవీస్ సానుకూలంగా స్పందించారు. ముంపు భూములకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ సిద్ధమని ప్రకటించింది. సాంకేతిక, పర్యావరణ అంశాల అధ్యయనం అనంతరం తుది నిర్ణయం తీసుకోనున్నారు.

హైదరాబాద్,
ఐదు దశాబ్దాలుగా ప్రతిపాదనలు, చర్చలకే పరిమితమైన తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణంపై మరో కీలక ముందడుగు పడింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముంబైలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో జరిపిన సమావేశంలో బ్యారేజీ ఎత్తు పెంపు ప్రతిపాదనపై సానుకూల స్పందన లభించింది. ప్రాణహిత నదిపై 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మించాలన్న తెలంగాణ అభ్యర్థనను మరోసారి పరిశీలించేందుకు మహారాష్ట్ర అంగీకారం తెలిపింది. అయితే సాంకేతిక, పర్యావరణ, ముంపు ప్రభావాలపై సమగ్ర అధ్యయనం అనంతరమే తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శుల

-మిగతా 2 లో

గ్రావిటీతో నీళ్లొస్తే రాజీనామా చేస్తా..

- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వానికి హరీశ్‌రావు సవాల్
- ఎల్లంపల్లికి గ్రావిటీ ద్వారా నీళ్లు వస్తాయని నిరూపించాలని డిమాండ్
- నిరూపిస్తే నా రాజీనామా.. లేదంటే మంత్రి ఉత్తమ్ తప్పుకుంటారా?
- మేడిగడ్డకు మరమ్మతులు చేసి కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్
- ఏపీలో క్రాప్ హాలిడే లేనప్పుడు తెలంగాణలో ఎందుకని ప్రభుత్వాన్ని నిలదీత
- రాష్ట్రంలో కరువుకు కాంగ్రెస్ నిర్లక్ష్యమే కారణమని హరీశ్‌రావు ఆరోపణ

హైదరాబాద్,
మాజీ మంత్రి హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓపెన్ చాలెంజ్ విసిరారు. తమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి గ్రావిటీ ద్వారా నీళ్లు వస్తాయని కాంగ్రెస్ సర్కార్ నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని, లేకపోతే నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రిజైన్ చేస్తా రా? అని బీఆర్‌ఎస్‌ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు సవాల్ చేశారు. గ్రావిటీ ద్వారా నీళ్లు వస్తాయని ప్రభుత్వం అబద్ధాలు చెప్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ ప్రతిపాదనకు సంబంధించిన డీపీఆర్‌ను బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో సోమవారం మాజీ ఎమ్మెల్యే బాల్క సు మన్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, గట్టు రామచందర్‌రావుతో కలిసి మీడియాతో

-మిగతా 2 లో

02

సిరీస్ వేటలో శ్రేయస్ సేన

- నేడు న్యూజిలాండ్‌తో మూడో టీ20
- 2-0 ఆధిక్యంతో జోరుమీదున్న టీమిండియా
- గాయంతో ఇషాన్ కిషన్ దూరం.. వైభవ్ సూర్యవంశీకి మరో ఛాన్స్
- హైదరాబాదీ తిలక్ వర్మ, నితీశ్ రెడ్డిపై భారీ ఆశలు
- బౌలింగ్‌లో పుంజుకోవాల్సిన భువనేశ్వర్ కుమార్
- గాయాలతో కివీస్‌కు ఎదురుదెబ్బ.. హెన్రీ, ఫెర్గుసన్ దూరం
- బౌలర్లు, ఫీల్డర్లకు సవాల్‌గా వెల్లింగ్టన్ ఈదురుగాలులు
- మధ్యాహ్నం 12.30 గంటల నుంచి సోనీ స్పోర్ట్స్‌లో ప్రసారం

ట్రంప్ ఆదేశిస్తే 96 గంటల్లో ఇరాన్‌పై దాడులు!

- పశ్చిమాసియాలో అమెరికా సైనిక బలగాల మోహరింపు
- అధ్యక్షుడి ఆదేశాల కోసం సిద్ధంగా ఉన్నట్లు అధికారుల వెల్లడి
- ఇరాన్ రాడార్లు, క్షిపణి ప్రయోగ కేంద్రాలే ప్రధాన లక్ష్యాలు
- అణు కేంద్రాలు, సైనిక స్థావరాలపైనా దాడులకు ప్రణాళికలు
- ఇంధన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకునే అవకాశం
- మధ్యంతర ఎన్నికల తర్వాత కీలక నిర్ణయం వెలువడే సూచనలు
- అమెరికా వ్యూహాలను పసిగడుతున్న ఇరాన్ దళాలు

: పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ ఉద్రిక్తతలు పెరిగే అవకాశముందన్న వార్తలు వెలువడుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలు జారీ చేస్తే 96 గంటల్లోనే ఇరాన్‌పై దాడులు చేపట్టేందుకు అమెరికా బలగాలు సిద్ధంగా ఉన్నట్లు సీఎన్‌ఎన్ కథనం వెల్లడించింది. పశ్చిమాసియాలో భారీగా సైనిక బలగాలను మోహరించిన అమెరికా.. ఇరాన్‌కు చెందిన రాడార్ వ్యవస్థలు, క్షిపణి ప్రయోగ కేంద్రాలు, సైనిక స్థావరాలు, అణు కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకునే అవకాశముందని ఇద్దరు అధికారులను ఉటంకిస్తూ పేర్కొంది.



02

వార్తసంధ్య
www.vaarthasandhya.com

రక్షణ రంగానికి రూ.2.12 లక్షల కోట్ల బలం!

-భారీ సైనిక కొనుగోళ్లకు రక్షణ కొనుగోళ్ల మండలి ఆమోదం
-రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన కీలక నిర్ణయం
-82 శాతం కొనుగోళ్లు దేశీయ పరిశ్రమల నుంచే
-సైన్యానికి అత్యాధునిక హెలికాప్టర్లు, కామికాజ్ డ్రోన్లు
-నౌకాదళం, వాయుసేన సామర్థ్యం పెంపునకు ప్రాధాన్యం

న్యూఢిల్లీ: దేశ రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. త్రివిధ దళాల ఆధునికీకరణ కోసం రూ.2.12 లక్షల కోట్ల విలువైన సైనిక ఆయుధాలు, పరికరాలు, యుద్ధ సామగ్రి కొనుగోలు ప్రతిపాదనలకు రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) ఆమోదం తెలిపింది. సోమవారం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సైన్యం, నౌకాదళం, వాయుసేన అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక రక్షణ సామగ్రిని సమకూర్చేందుకు ప్రాధాన్యం ఇచ్చారు. మొత్తం కొనుగోళ్లలో సుమారు 82 శాతం దేశీయ రక్షణ పరిశ్రమల నుంచే సేకరించాలని నిర్ణయించడం విశేషం. ఈ చర్యతో స్వదేశీ రక్షణ ఉత్పత్తుల తయారీకి మరింత ప్రోత్సాహం లభించనుంది. దేశీయ పరిశ్రమల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు రక్షణ పరికరాల కోసం విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ ప్రతిపాదనలను రూపొందించారు. భారత సైన్యం కోసం తేలికపాటి బహుళ ప్రయోజన హెలికాప్టర్లు, సుదూర లక్ష్యాలను ఛేదించగల కామికాజ్ డ్రోన్ వ్యవస్థలు, అత్యధిక చలన సామర్థ్యం కలిగిన వాహనాలను సమకూర్చనున్నారు. ఈ పరికరాలతో సైనిక దళాల నిఘా, రవాణా, దాడి సామర్థ్యాలు మరింత మెరుగుపడే అవకాశముంది. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లో సైనిక కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. భారత నౌకాదళం కోసం శత్రు క్షిపణులను తప్పుదోవ పట్టించే యాక్టివ్ ఆఫ్ బోర్డ్ డికాయ్ వ్యవస్థను సమకూర్చనున్నారు. వాయుసేన అవసరాల కోసం నూతన హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపారు. తాజా నిర్ణయంతో త్రివిధ దళాల యుద్ధ సన్నద్ధతను పెంచడంతో పాటు దేశీయ రక్షణ తయారీ రంగానికి ఊతం లభించనుంది. అయితే డీఏసీ ఆమోదం కొనుగోలు ప్రక్రియలో ఒక కీలక దశ మాత్రమే. తదుపరి ప్రక్రియలు పూర్తయిన తర్వాతే తుది ఒప్పందాలు కుదరనున్నాయి.

మర్రి జ్యువెలర్స్ కోసం బస్టాప్ మార్పు..

మొదటి తరువాయి

శిక్షణ పొందుతున్న నిరుద్యోగులు అదనపు దూరం నడవాల్సి రావడం ఎంతవరకు సమంజసం? ప్రజా రవాణా సౌకర్యాలను మరింత చేరువ చేయాల్సిన అధికారులు, ఉన్న సౌకర్యాన్ని దూరం చేయడం వెనుక ఉన్న కారణాలేమిటి?

బార్‌లు, వైన్‌షాపులు, పెట్రోల్ బంకుల మధ్య ప్రయాణం

బస్టాప్ మార్పుతో ప్రయాణికులు వెళ్లాల్సిన మార్గంలో బార్‌లు, వైన్‌షాపులు, పెట్రోల్ బంకులు తదితర వాణిజ్య ప్రదేశాలు ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. విద్యార్థులు, మహిళలు సహా అనేకమంది ఈ మార్గంలో నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రద్దీగా ఉండే రహదారిపై వాహనాల రాకపోకల మధ్య అదనపు దూరం నడవడం వల్ల భద్రతాపరమైన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు.

బస్టాప్‌ను మార్చే ముందు పాదచారుల భద్రత, రహదారి పరిస్థితులు, విద్యార్థుల అవసరాలు, మహిళలకు కలిగే ఇబ్బందులు, ప్రత్యామ్నాయ బస్టాప్ అందుబాటులో ఉందా లేదా అనే అంశాలను అధికారులు పరిశీలించారా? కొత్త ప్రదేశానికి వెళ్లే మార్గంలో సురక్షితమైన ఫుట్‌పాత్‌లు, తగిన రహదారి సదుపాయాలు ఉన్నాయా? ఈ ప్రశ్నలకు సంబంధిత శాఖలు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

మర్రి జ్యువెలర్స్ కోసమే మార్పా?

పాత బస్టాప్ వెనుక భాగంలో కొత్తగా మర్రి జ్యువెలర్స్ దుకాణం ప్రారంభమైన నేపథ్యంలో బస్టాప్ తొలగింపుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జ్యువెలరీ షాప్‌కు అనుకూలంగా ఉండేందుకే బస్టాప్‌ను మార్చారనే ప్రచారం స్థానికంగా వినిపిస్తోంది. అయితే ఈ రెండు పరిణామాల మధ్య ప్రత్యక్ష సంబంధం ఉందని నిర్ధారించే అధికారిక సమాచారం ప్రస్తుతం అందుబాటులో లేదు. అందువల్ల ఈ అనుమానాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

సామాన్య ప్రజలు బస్టాప్ సౌకర్యం కోసం కోరినప్పుడు స్పందించని అధికారులు, ఒక వాణిజ్య సంస్థ ప్రారంభానికి ముందు లేదా ఆ సమయంలో బస్టాప్ మార్పు చేపట్టినట్లయితే, దాని వెనుక ఉన్న కారణాలను బహిరంగంగా వెల్లడించాలి. ప్రజా ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లయితే, దానికి సంబంధించిన అనుమతులు, ప్రతిపాదనలు, ట్రాఫిక్ అధ్యయన వివరాలను ప్రజలకు తెలియజేయాలి.

ఆర్టీసీదా? ట్రాఫిక్ పోలీసులదా? బాధ్యత ఎవరిది?

బస్టాప్ తొలగింపు, తరలింపు నిర్ణయం తీసుకున్నది ఆర్టీసీ యాజమాన్యమా? ట్రాఫిక్ పోలీసులా? లేక ఇతర శాఖల సమన్వయంతో ఈ మార్పు జరిగిందా? అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ నిర్ణయానికి ఆమోదం తెలిపిన అధికారులు ఎవరు? విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు ఎదుర్కొనే ఇబ్బందులపై ముందస్తు పరిశీలన జరిగిందా? అనే ప్రశ్నలకు సమాధానాలు అవసరం. ప్రజలకు ఉపయోగపడే బస్టాప్‌ను తొలగించి, వారినే అదనపు దూరం నడవమని చెప్పడం ఏ విధమైన ప్రజాసేవ? ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసమే మార్పు చేసినట్లయితే, ప్రయాణికులకు మరింత అనుకూలమైన ప్రత్యామ్నాయాన్ని ఎందుకు కల్పించలేదు? ప్రజల అవసరాల కంటే వాణిజ్య సంస్థల సౌకర్యాలకే ప్రాధాన్యం ఇచ్చారనే అనుమానాలకు తావులేకుండా అధికారులు వాస్తవాలను వెల్లడించాలి.

బస్టాప్‌ను పునరుద్ధరిస్తారా? అధికారుల సమాధానం ఎప్పుడు?

చైతన్యపురి పాత బస్టాప్‌ను తొలగించడానికి గల కారణాలను ఆర్టీసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు వివరించాలి. విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పాత బస్టాప్‌ను పునరుద్ధరించే అవకాశాన్ని పరిశీలించాలి. అది సాధ్యం కాని పరిస్థితిలో ప్రయాణికులకు సురక్షితంగా, సౌకర్యవంతంగా ఉండే ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేయాలి. ప్రజల కోసం పనిచేయాల్సిన అధికార యంత్రాంగం ప్రజల ఇబ్బందులను పట్టించుకోకపోతే ఎవరిని ఆశ్రయించాలి? బస్టాప్ మార్పు వెనుక ఉన్న అసలు కారణం ఏమిటి? ప్రజా ప్రయోజనమా.. ప్రైవేటు ప్రయోజనమా? చైతన్యపురి బస్టాప్ వ్యవహారంలో సంబంధిత అధికారులు స్పందించి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది

సిరీస్ వేటలో శ్రేయస్ సేన..

-నేడు న్యూజిలాండ్‌తో మూడో టీ20
- 2-0 ఆధిక్యంతో జోరుమీదున్న టీమిండియా
- గాయంతో ఇషాన్ కిషన్ దూరం.. వైభవ్ సూర్యవంశీకి మరో ఛాన్స్
- హైదరాబాదీ తిలక్ వర్మ, నితీశ్ రెడ్డిపై భారీ ఆశలు
- బౌలింగ్‌లో పుంజుకోవాల్సిన భువనేశ్వర్ కుమార్
- గాయాలతో కివీస్‌కు ఎదురుదెబ్బ.. హెన్రీ, ఫెర్గుసన్ దూరం
- బౌలర్లు, ఫీల్డర్లకు సవాల్‌గా వెల్లింగ్టన్ ఈదురుగాలులు
- మధ్యాహ్నం 12.30 గంటల నుంచి సోనీ స్పోర్ట్స్‌లో ప్రసారం

వెల్లింగ్టన్, స్పోర్ట్స్ డెస్క్

న్యూజిలాండ్ గడ్డపై వరుస విజయాలతో దూసుకెళ్తున్న భారత జట్టు మరో కీలక పోరుకు సిద్ధమైంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇప్పటికే 2-0 ఆధిక్యంలో ఉన్న శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని టీమిండియా మూడో మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. మంగళవారం వెల్లింగ్టన్ వేదికగా భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య మూడో టీ20 జరగనుంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో అద్భుత ప్రదర్శనతో విజయాలు అందుకున్న భారత జట్టు అదే జోరును కొనసాగించాలని భావిస్తోంది. మరోవైపు వరుస పరాజయాలతో ఒత్తిడిలో ఉన్న ఆతిథ్య న్యూజిలాండ్‌కు ఈ మ్యాచ్ అత్యంత కీలకంగా మారింది. మూడో టీ20లోనూ ఓడితే మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే సిరీస్‌ను కోల్పోవాల్సి వస్తుంది. దీంతో ఎలాగైనా గెలిచి సిరీస్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలని కివీస్ పట్టుదలతో ఉంది. అయితే కీలక మ్యాచ్‌కు ముందు భారత జట్టుకు ఇషాన్ కిషన్ గాయం రూపంలో ఎదురుదెబ్బ తగిలింది. తొడకండరాల గాయంతో బాధపడుతున్న ఇషాన్ మూడో టీ20కు కూడా దూరమయ్యాడు. తొలి మ్యాచ్‌లో గాయపడిన అతడిని రెండో టీ20లో ఆడించని జట్టు యాజమాన్యం.. పూర్తిగా కోలుకోకపోవడంతో మూడో మ్యాచ్‌కూ విశ్రాంతినిచ్చింది. దీంతో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి మరో అవకాశం దక్కనుంది. రెండో టీ20లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన వైభవ్ ఈసారి తన ప్రతిభను నిరూపించుకోవాలని భావిస్తున్నాడు. ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజు శాంసన్ మరోసారి శుభారంభం అందించేందుకు సిద్ధమయ్యారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మిడిలార్డర్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. ముఖ్యంగా హైదరాబాదీ యువ బ్యాటర్ తిలక్ వర్మపై భారీ అంచనాలు నెలకొన్నాయి. రెండో టీ20లో అజేయ అర్ధసెంచరీతో జట్టును విజయతీరాలకు చేర్చిన తిలక్ అదే ఫామ్‌ను కొనసాగించాలని చూస్తున్నాడు. మరో తెలుగు యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి కూడా గత మ్యాచ్‌లో కీలక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. వీరిద్దరూ మరోసారి రాణిస్తే భారత బ్యాటింగ్ మరింత బలపడనుంది. నమన్ ధీర్, అక్షర్ పటేల్ రూపంలో జట్టుకు అదనపు బ్యాటింగ్ బలం ఉంది. అయితే బౌలింగ్ విభాగంలో స్టార్ పేసర్ భువనేశ్వర్ కుమార్ పుంజుకోవాల్సిన అవసరం ఉంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో భారీగా పరుగులు సమర్పించుకున్న అతడు వికెట్లు సాధించడంలోనూ విఫలమయ్యాడు. ఈ మ్యాచ్‌లో భువనేశ్వర్‌తోపాటు అర్ష్‌దీప్ సింగ్, ఇతర బౌలర్లు సమష్టిగా రాణించాల్సి ఉంది. మరోవైపు న్యూజిలాండ్ జట్టును గాయాల సమస్య వేధిస్తోంది. ప్రధాన పేసర్లు మాట్ హెన్రీ, లోకీ ఫెర్గుసన్ గాయాలతో మూడో టీ20కు దూరమయ్యారు. వీరి స్థానాల్లో బ్లెయిర్ టిక్నర్, కైల్ జేమీసన్‌లను జట్టులోకి తీసుకున్నారు. దీంతో ఆతిథ్య జట్టు బౌలింగ్ విభాగంలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇక వెల్లింగ్టన్‌లో వీచే బలమైన ఈదురుగాలులు ఇరు జట్లకు మరో సవాల్‌గా మారనున్నాయి. ముఖ్యంగా బౌలింగ్ సమయంలో బంతి నియంత్రణ, ఫీల్డింగ్‌లో క్యాచ్‌లు అందుకోవడంపై గాలుల ప్రభావం పడే అవకాశముంది. ఈ పరిస్థితులకు త్వరగా అలవాటు పడే జట్టుకే మ్యాచ్‌లో పైచేయి సాధించే అవకాశం ఉంటుంది. బ్యాటింగ్‌కు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడితే భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశమూ ఉంది. మొత్తంగా సిరీస్‌ను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో భారత్, పరువు నిలబెట్టుకోవాలనే పట్టుదలతో న్యూజిలాండ్ బరిలోకి దిగుతుండటంతో మూడో టీ20పై ఆసక్తి నెలకొంది.

అంచనా తుది జట్లు:

భారత్: అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), వైభవ్ సూర్యవంశీ, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి, నమన్ ధీర్, అక్షర్ పటేల్, భువనేశ్వర్ కుమార్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి/ప్రిన్స్ యాదవ్.

న్యూజిలాండ్: ఫిన్ అలెన్, టిమ్ సీఫెర్ట్ (వికెట్ కీపర్), డెవాన్ కాన్వే/జీవన్ జాకబ్స్, గ్లెన్ ఫిలిప్స్, డారిల్ మిచెల్, మైకేల్ బ్రేస్‌వెల్, మిచెల్ శాంట్నర్ (కెప్టెన్), కైల్ జేమీసన్, ఆడమ్ మిల్నే, జాకబ్ డఫీ, బ్లెయిర్ టిక్నర్.

తుమ్మిడిహెట్టికి మహారాష్ట్ర సానుకూలం!

మొదటి తరువాయి

నేతృత్వంలో సంయుక్త అధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ముంబైలోని సహ్యాద్రి ప్రభుత్వ అతిథి గృహంలో జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చారిత్రకంగా, సాంస్కృతికంగా గొప్ప ప్రాంతమైనప్పటికీ అభివృద్ధిలో వెనుకబడిపోయిందన్నారు. గిరిజనులు, ఆదివాసీలకు సాగునీరు, తాగునీరు అందించాల్సిన అవసరాన్ని వివరించారు. 1975 అక్టోబర్ 6న అప్పటి ముఖ్యమంత్రులు జలగం వెంగళరావు, ఎస్‌బీ చవాన్ మధ్య కుదిరిన ఒప్పందం నుంచి ఇప్పటివరకు జరిగిన ప్రయత్నాలను ప్రస్తావించారు. 2016లో బ్యారేజీ ఎత్తును 148 మీటర్లుగా నిర్ణయించినప్పటికీ ఆ ఎత్తుతో తెలంగాణ నీటి అవసరాలు పూర్తిస్థాయిలో తీరవని తెలిపారు. విద్యుత్ వ్యయం, నిర్వహణ ఖర్చులు, పర్యావరణ పరిరక్షణను పరిగణనలోకి తీసుకుంటే 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణమే ప్రయోజనకరమని వివరించారు. గ్రావిటీ ద్వారా నీటిని తరలించే అవకాశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తుమ్మిడిహెట్టి కేవలం సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదని, తెలంగాణ, మహారాష్ట్ర మధ్య అభివృద్ధి వారధిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కొమురం భీమ్ సాగించిన జల్, జంగిల్, జమీన్ పోరాటాన్ని గుర్తుచేస్తూ ఆదిలాబాద్ గిరిజనుల ఆకాంక్షలను నెరవేర్చాల్సిన అవసరం ఉందన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత రక్షణ, పౌర విమానాశ్రయం అందుబాటులోకి వస్తే రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో రవాణా, ఆర్థిక కార్యకలాపాలు మెరుగుపడతాయని వివరించారు. బ్యారేజీ నిర్మాణంతో మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే వ్యవసాయ భూములకు ఆ రాష్ట్ర నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రతిపాదనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్ సానుకూలంగా స్పందించారు. మహారాష్ట్ర ప్రజలకు ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని తేలితే 148 మీటర్ల ఎత్తుకు సంబంధించిన పాత ఒప్పందాన్ని పునఃపరిశీలించేందుకు అభ్యంతరం లేదన్నారు. తెలంగాణ నీటి అవసరాలకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలో అవసరమైన సాంకేతిక అధ్యయనాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈలోగా రెండు రాష్ట్రాల అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి బ్యారేజీ ఎత్తు, నీటి లభ్యత, ముంపు భూముల విస్తీర్ణం, పరిహారం, ప్రత్యామ్నాయాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని సూచించారు. తదుపరి సమావేశాల కాలపరిమితిని నిర్ణయించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ప్రతిపాదించారు. వెనుకబడిన ప్రాంతాలు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధికి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఇరువురు ముఖ్యమంత్రులు అభిప్రాయపడ్డారు.

ట్రంప్ ఆదేశిస్తే 96 గంటల్లో ఇరాన్‌పై దాడులు!

న్యూయార్క్:

పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలు జారీ చేస్తే కేవలం 96 గంటల్లోనే ఇరాన్‌పై సైనిక దాడులు ప్రారంభించేందుకు అమెరికా బలగాలు సిద్ధంగా ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇరాన్‌లోని కీలక సైనిక స్థావరాలు, క్షిపణి ప్రయోగ కేంద్రాలు, రాడార్ వ్యవస్థలు, అణు కేంద్రాలతోపాటు ఇంధన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకునేలా అమెరికా సైనిక వ్యూహాలను రూపొందించినట్లు సమాచారం. పశ్చిమాసియాలో ఇప్పటికే పెద్ద సంఖ్యలో అమెరికా బలగాలను మోహరించామని ఇద్దరు అధికారులు సీఎన్‌ఎన్‌కు వెల్లడించినట్లు కథనం పేర్కొంది. అయితే దాడులు ప్రారంభించాలా, వద్దా అనే తుది నిర్ణయం పూర్తిగా అధ్యక్షుడు ట్రంప్ చేతుల్లోనే ఉందని వారు స్పష్టం చేసినట్లు తెలిపింది. అమెరికా సైన్యం ఇరాన్‌పై విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించేందుకు అవసరమైన సన్నాహాలు చేస్తున్నట్లు ఆ కథనం వెల్లడించింది. గతంలో మాదిరిగా కొన్ని పరిమిత లక్ష్యాలకే కాకుండా ఈసారి ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని ప్రభావితం చేసే పలు కీలక కేంద్రాలను లక్ష్యంగా చేసుకునే అవకాశముందని పేర్కొంది. ముఖ్యంగా రాడార్ వ్యవస్థలు, క్షిపణి ప్రయోగ వేదికలు, సైనిక స్థావరాలు, అణు సంబంధిత కేంద్రాలపై దృష్టి సారించినట్లు తెలిపింది. ఇంధన మౌలిక సదుపాయాలు కూడా సంభావ్య లక్ష్యాల జాబితాలో ఉన్నట్లు అమెరికా సెంట్రల్ కమాండ్‌కు సంబంధించిన వివరాలను ఉటంకిస్తూ పేర్కొంది. అయితే సైనిక చర్యకు సంబంధించి అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటివరకు తుది ఆదేశాలు జారీ చేయలేదని అధికారులు వెల్లడించినట్లు సమాచారం. ఈ ఏడాది చివరిలోగా ఎప్పుడైనా ఆదేశాలు వచ్చే అవకాశం ఉందని, ముఖ్యంగా అమెరికా మధ్యంతర ఎన్నికల అనంతరం కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలను తోసిపుచ్చలేమని వారు అభిప్రాయపడినట్లు కథనం తెలిపింది. ఎన్నికల తర్వాత అనుసరించాల్సిన సైనిక వ్యూహంపై ట్రంప్ ఇంకా స్పష్టమైన నిర్ణయానికి రాలేదని పేర్కొంది. మరోవైపు అమెరికా సైనిక కదలికలు, వ్యూహాలను ఇరాన్ దళాలు గమనిస్తున్నాయని అమెరికా అధికారులు అంగీకరించినట్లు కథనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో దాడుల ప్రణాళికలను మరింత విస్తృతంగా రూపొందిస్తున్నట్లు పెంటగాన్ వర్గాలను ఉటంకిస్తూ తెలిపింది. అయితే అమెరికా సైనిక సన్నద్ధతపై వెలువడిన ఈ వివరాలకు సంబంధించి వైట్‌హౌస్ అధికారికంగా స్పందించలేదు. ఇరాన్‌పై అమెరికా మరోసారి సైనిక చర్యకు దిగే అవకాశాలపై వస్తున్న కథనాలు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను మరింత పెంచుతున్నాయి. అయితే 96 గంటల్లో దాడులు ప్రారంభించగలమన్నది అధికారులను ఉటంకిస్తూ వెలువడిన నివేదికలోని అంశమే తప్ప, దాడులకు ట్రంప్ ఆదేశాలు ఇచ్చినట్లు అధికారిక ధ్రువీకరణ వెలువడలేదు.

గ్రావిటీతో నీళ్లొస్తే రాజీనామా చేస్తా..

మొదటి తరువాయి

మాట్లాడారు. రాష్ట్రంలో కరువుకు కాంగ్రెస్ వైఫల్యమే కారణమని, 'ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు' అని పునరుద్ఘాటించారు. నీళ్లు కొనలేమని చెప్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, అందుబాటు లో ఉన్న నీటిని ఎందుకు ఎత్తిపోసి రైతులను ఎందుకు ఆదుకోవడం లేదని ప్రశ్నించారు. కృష్ణా, గోదావరి నీటికి ఎందుకు నిర్లక్ష్యంగా కిందికి వదిలేశారని నిలదీశారు.

ఏపీలో క్రాప్‌హాలిడే ఎందుకు లేదు?

ఇక్కడి ప్రభుత్వం అప్పనంగా వదిలేసిన నీళ్లను ఏపీ సర్కార్ ఒడిసిపట్టి పంటలు పండించుకుంటున్నదని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఏపీలోని పట్టిసీమ లిఫ్ట్ వంద రోజులు నీళ్లు ఎట్లా ఎత్తింది? దానిపై ఉన్న దేవాదుల ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎందుకు ఎత్తలేదు? అని ప్రశ్నించారు. 33శాతం లోటు వర్షపాతం ఉన్న ఏపీలో క్రాప్‌హాలిడే ఎందుకు లేదు.. 17శాతం మాత్రమే లోటు వర్షపాతం నమోదైన తెలంగాణలో ఎందుకు ఉన్నది? అని నిలదీశారు. దేవాదులను సక్రమంగా నడిపి ఉంటే వరంగల్ జిల్లా, కరీంనగర్ జిల్లాలోని కొంతభాగం సస్యశ్యామలంగా మారేదని హరీశ్‌రావు గుర్తుచేశారు. శ్రీశైలంలో నీరు అందుబాటులో ఉన్నప్పుడు 24/7 ఎత్తిపోసి పంటలను కాపాడేందుకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో ఐదు మోటర్లకు గాను రెండింటినే ఎందుకు నడుపుతున్నారని, 12 గంటలు ఆన్, 12గంటలు ఆఫ్ ఎందుకు చేస్తున్నారని నిలదీశారు.

మేడిగడ్డకు మరమ్మతులు చేయండి

ప్రభుత్వం తక్షణమే మేడిగడ్డకు మరమ్మతులు చేపట్టి, కన్నెపల్లి పంపుహౌస్ మోటర్లను నడిపి నీటిని ఎత్తిపోసే చర్యలు చేపట్టాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తమ్మిడిహట్టి నుంచి నీటిని తీసుకొచ్చేందుకు రూ.25 వేల కోట్లు ఖర్చు చేస్తామని ప్రభుత్వం చెప్తున్నదని, అకడినుంచి సుందిళ్లకు నీటిని తరలించే ప్రతిపాదనలో ఆయకట్టు ఎంత ఉన్నదో వెల్లడించాలని కోరారు. ప్రాజెక్టు పూర్తయ్యేలోపు ఆ ఖర్చు రూ.30 వేల కోట్ల నుంచి రూ.40 వేల కోట్లకు చేరే అవకాశం ఉన్నదని అభిప్రాయపడ్డారు. తమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని, అది ఆచరణసా ధ్యమో కాదో కాలమే నిర్ణయిస్తుందన్నారు.

మలేరియా టీకా ధర భారీగా తగ్గింపు.

న్యూఢిల్లీ, నేషనల్ డెస్క్

మలేరియా మహమ్మారి నుంచి చిన్నారులను రక్షించడం కోసం భారత్ బయోటెక్ కంపెనీ కీలక ముందడుగు వేసింది. అంతర్జాతీయ సంస్థలు 'గవి ', 'యునిసెఫ్ తో కలిసి మలేరియా వ్యాక్సిన్ ధరను దాదాపు 40 శాతం తగ్గించేందుకు భారత్ బయోటెక్ ఒప్పందం కుదుర్చుకుంది. దాంతో ప్రస్తుతం ఒక్క డోసుకు 9.30 యూరోలుగా ఉన్న ధర 5.50 యూరోలకు తగ్గనుంది. భారత కరెన్సీ లో ఇది సుమారు రూ.600 లోపే ఉంటుంది.ఈ తగ్గింపు ధర 2027 ప్రారంభం నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో 2027-2029 మధ్య చిన్నారుల టీకా కార్యక్రమాలకు దాదాపు 50 మిలియన్ డాలర్లు ఆదా కానున్నాయి. ఈ నిధులతో మరో 10 లక్షల మంది పిల్లలకు మలేరియా వ్యాక్సిన్ అందించవచ్చని అంచనా. భారత్ బయోటెక్ ఈ వ్యాక్సిన్‌ను 'మాస్కివాక్' పేరుతో తయారు చేస్తున్నది. దీని అసలు పేరు ఆర్‌టీఎస్, ఎస్/ఏఎస్01. జీఎస్‌కే, పాత్ సంస్థలు, వాటి భాగస్వాములు ఈ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశాయి. 2021లో ప్రపంచ ఆరోగ్య సంస్థ చిన్నారుల్లో మలేరియా నివారణ కోసం విస్తృత వినియోగానికి ఈ వ్యాక్సిన్‌ను సిఫారసు చేసింది. ప్రస్తుతం దీని తయారీ బాధ్యతలను జీఎస్‌కే నుంచి భారత్ బయోటెక్‌కు బదిలీచేసే ప్రక్రియ కొనసాగుతున్నది. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, మరిన్ని దేశాలకు వ్యాక్సిన్ అందుబాటులోకి తీసుకురావడం దీని ప్రధాన లక్ష్యం. ఈ వ్యాక్సిన్‌ను నాలుగు డోసుల కోర్సుగా ఇస్తారు. మలేరియా వ్యాప్తి కాలానుగుణంగా ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సరైన సమయంలో నాలుగు డోసులు తీసుకుంటే మలేరియా కేసులు సుమారు 75 శాతం తగ్గే అవకాశం ఉందని యునిసెఫ్ తెలిపింది. అయితే ఈ వ్యాక్సిన్ పూర్తిస్థాయి రక్షణ ఇవ్వదు. దోమతెరలు వాడటం, దోమల నియంత్రణ చర్యలు చేపట్టడం, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం కూడా అవసరం. ప్రపంచవ్యాప్తంగా 2024లో సుమారు 28.2 కోట్ల మలేరియా కేసులు నమోదయ్యాయి.

శ్రీ కోట మైసమ్మ ఆలయానికి పెరిగిన ఆదాయం!

-గతేడాదితో పోలిస్తే రూ. 2.92 లక్షల అదనపు రాబడి

-జాతర విజయవంతం కావడంతో భక్తులకు, పోలీసులకు ఆలయ వర్గాల కృతజ్ఞతలు

సింగరేణి ప్రతినిధి, అక్టోబర్ 26 (వార్త సంధ్య):
ఖమ్మం జిల్లాలోని సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో కొలువుదీరిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయానికి ఈ ఏడాది ఆదాయం గణనీయంగా పెరిగింది. జాతర సందర్భంగా భక్తుల తాకిడి పెరగడంతో పాటు హుండీ కానుకలు, వివిధ పూజా సేవల ద్వారా ఆలయ రాబడి వృద్ధి చెందినట్లు దేవాదాయ శాఖ అధికారులు వెల్లడించారు. గత ఏడాది ఆలయానికి వివిధ మార్గాల ద్వారా మొత్తం రూ.29,10,386 ఆదాయం సమకూరగా, ఈ ఏడాది రూ.32,02,697కు చేరింది. దీంతో గత ఏడాదితో పోలిస్తే రూ.2,92,311 అదనపు ఆదాయం లభించింది. అంటే సుమారు 10.04 శాతం వృద్ధి నమోదైంది. హుండీ కానుకలతో పాటు నిత్యం నిర్వహించే వాహన పూజలు, ఆర్జిత సేవలు, ప్రత్యేక పూజా టికెట్ల ద్వారా ఈ ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. రోజురోజుకూ భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో ఆలయానికి వచ్చే ఆదాయం కూడా వృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించిన హుండీల లెక్కింపు, ఆదాయ సమీక్ష కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డాక్టర్ పర్స పట్టాభి రామారావు, కార్యనిర్వహణాధికారి (ఈవో) కే. వెంకటయ్య, ఆలయ అర్చకులు కొత్తలంక కైలాష్ శర్మ, సాయిరాం శర్మ, సిబ్బంది లలిత సాయి, పగడాల మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతర ఉత్సవాలను విజయవంతం చేసిన భక్తులకు, ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట బందోబస్తు నిర్వహించిన పోలీసు సిబ్బందికి ఆలయ వర్గాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశాయి.

కారేపల్లి జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోళ్లు ప్రారంభం!

క్వింటాలుకు రూ. 8,667 కనీస మద్దతు ధర..

నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారుల సూచన

సింగరేణి ప్రతినిధి, అక్టోబర్ 26 (వార్త సంధ్య):
ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలోని స్థానిక జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోళ్లు అధికారికంగా ప్రారంభమయ్యాయి. భారత పత్తి సంస్థ (సీసీఐ) నిబంధనలకు అనుగుణంగా మార్కెట్ కమిటీ అధికారుల సమక్షంలో కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు విక్రయానికి తీసుకొచ్చిన పత్తికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నాణ్యతా ప్రమాణాలను పరిశీలించిన అనంతరం కొనుగోళ్లు చేపట్టారు.

నాణ్యమైన పత్తితోనే మద్దతు ధర

ఈ సీజన్‌కు కేంద్ర ప్రభుత్వం పత్తికి క్వింటాలుకు రూ. 8,667 కనీస మద్దతు ధరను నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. సీసీఐ నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం 8 నుంచి 12 శాతం లోపు ఉండాలని పేర్కొన్నారు. రైతులు పత్తిని పూర్తిగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర పొందాలని కోరారు.

అవసరమైన పత్రాలు తప్పనిసరి

పత్తి విక్రయానికి వచ్చే రైతులు 'కపాస్ కిసాన్' యాప్‌లో బుకింగ్ వివరాలతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలను వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు. కొనుగోళ్లకు సంబంధించి సందేహాలు లేదా ఫిర్యాదులు ఉంటే మార్కెటింగ్ శాఖ టోల్‌ఫ్రీ నంబర్ 1800-599-5779 లేదా వాట్సాప్ నంబర్ 8897281111 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

పలువురి పాల్గొనడం

ఈ కార్యక్రమంలో జిన్నింగ్ మిల్లు యజమాని సత్యం, చందర్ రావు, శ్రీనివాస్, మోహన్ రావు, అఖిల్, పర్యవేక్షకుడు బట్టు కళ్యాణ్, మార్కెట్ కమిటీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పరిసర గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రశాంత్ నగర్ డివిజన్‌లో బీజేపీలో చేరిన యువత

వార్త సంధ్య కూకట్‌పల్లి:
ప్రశాంత్ నగర్ డివిజన్ పరిధిలోని ఏవీబీపురానికి చెందిన పలువురు యువకులు యువ నాయకులు కార్తీక్, లక్ష్మణరావు నాయకత్వంలో, జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య ఆధ్వర్యంలో ఈరోజు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బీజేపీ అధ్యక్షులు గిరి వర్ధన్ రెడ్డి , నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం, దేశాభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, కేంద్ర ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై యువకులు బీజేపీలో చేరారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, యువత పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై బీజేపీలో చేరడం సంతోషకరమని, దేశాభివృద్ధి మరియు ప్రజాసేవలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. నూతనంగా పార్టీలో చేరిన యువకులకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వీరన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు కావాలి

-నవంబర్ 6లోగా ఫారం 18 దరఖాస్తుల సమర్పణకు చర్యలు

-ప్రతి కళాశాలలో నోడల్ అధికారిని నియమించాలి

-కళాశాలల ప్రిన్సిపాళ్లకు జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాలు.....

ఉమ్మడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, 26, అక్టోబర్(వార్త సంధ్య)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లతో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ఫారం-18 దరఖాస్తుల సమర్పణ, కళాశాలల వారీగా అర్హుల వివరాల సేకరణ, ఓటరు నమోదుపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఆశించిన స్థాయిలో దరఖాస్తులు అందలేదని పేర్కొన్నారు. స్వీప్ (ాంఎజుజ్రూ) కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టి, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫారం-18 దరఖాస్తులను నవంబర్ 6వ తేదీలోగా సమర్పించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి కళాశాలలో ఒక నోడల్ అధికారిని నియమించి, ఎన్నికల విభాగంతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కళాశాలల్లోని బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది, అర్హులైన ప్రస్తుత విద్యార్థులు, పూర్వ విద్యార్థుల వివరాలను సేకరించి, ఓటరు నమోదుకు అర్హులైన వారి జాబితాను కళాశాలల వారీగా సిద్ధం చేయాలని సూచించారు. ఓటరు నమోదుకు నిర్దేశించిన అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నవారిని మాత్రమే గుర్తించి, వారి వివరాలను ఎన్నికల సెల్‌కు అందజేయాలని ఆదేశించారు. కళాశాలల యాజమాన్యాలు తమ వద్ద అందుబాటులో ఉన్న విద్యార్థులు, పూర్వ విద్యార్థుల రికార్డులను పరిశీలించి అర్హులైన పట్టభద్రులను గుర్తించాలని తెలిపారు. ఫారం-18 ద్వారా ఓటరు నమోదు విధానం, దాని ప్రాధాన్యతపై విద్యార్థులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని పేర్కొన్నారు. కళాశాలల నుంచి సేకరించిన వివరాలను నిర్ణీత గడువులోగా ఎన్నికల విభాగానికి అందజేయాలని, ప్రతి కళాశాల నోడల్ అధికారి నమోదు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని కలెక్టర్ తెలిపారు. నోడల్ అధికారుల వివరాలతో జాబితా రూపొందించి, సమాచార మార్పిడి, సమన్వయం కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=) ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఓటరు నమోదులో అర్హులైన వారు ఎవరూ మిగిలిపోకుండా కళాశాలల ప్రిన్సిపాళ్లు, యాజమాన్యాలు, నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్,జిల్లాలోని వివిధ డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, అగ్రికల్చర్, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ అంకిత్

ఉమ్మడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, 26, అక్టోబర్(వార్త సంధ్య)
ప్రజల నుంచి స్వీకరించే ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. భూ సంబంధిత సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు, ఉపాధి, పింఛన్లు, గృహాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం ముఖ్యమైన వేదిక అని తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, క్లిష్టమైన సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంతో పాటు మండల స్థాయిలోని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమకు సమీపంలోని ఎంపీడీవో కార్యాలయంలో వినతులు సమర్పించి, స్థానిక స్థాయిలోనే సమస్యలకు పరిష్కారం పొందాలని సూచించారు. వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. పాల్వంచ మండలంలోని పాండురంగాపురం పంచాయతీ లోగల ప్రభాత్ నగర్ రెడ్డిగూడెం కు చెందిన నిమ్మల సువర్ణ పట్టా బుక్ ఇప్పించగలరని దరఖాస్తు చేసుకున్నారు. పాండురంగాపురం రెవిన్యూ గ్రామంలో 126/127 అనే సర్వే నెంబర్లు ఐదు ఎకరాల వ్యవసాయ భూమిని పసుపు కుంకుమల కింద వారి నాన్న సైరెడ్డి భగవాన్ రెడ్డి ఇచ్చినారు. రెవిన్యూ రికార్డులలో నాలుగు ఎకరాలే ఉండగా, ఆ మొత్తం భూమిని సర్వే చేసి ఐదు ఎకరాలకు పట్టా ఇప్పించగలరని అభ్యర్థించారు. ఈ దరఖాస్తును పాల్వంచ తాహసిల్దార్ కు ఎండాస్ చేశారు. .లక్ష్మీదేవి పల్లి మండలానికి చెందిన కీసర కృష్ణవేణి హై వోల్టేజ్ 33 కెవి వైర్ లైన్ తొలగించుటకు దరఖాస్తు చేసినారు. హై వోల్టేజ్ వైరు వలన ప్రాణహాని ఉందని గతంలో ఏ.ఈ కు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించలేదు. ఎంతో ప్రయత్నాలు చేయగా మాట్లాడుతూ ఈ వైరును తొలగించేందుకు సుమారు రు. 1.50 లక్షలు ఖర్చు అవుతుందని, మీరే భరించాలని తెలిపారు. నా భర్త క్యాన్సర్ వ్యాధిగ్రస్తుడు కావున ఆర్థిక ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో ఈ మొత్తం వైర్లను తొలగించేందుకు ఎన్పీడీసీఎల్ అధికారులే పూర్తి బాధ్యత తీసుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ దరఖాస్తు ఎన్పీడీసీఎల్ ఎస్.ఈ కి ఎండాస్ చేశారు.
............మణుగూరు మండలంలోని రామానుజ గ్రామానికి చెందిన సున్నం స్వప్న సమ్మక్క - సారక్క గిరిజన సొసైటీలో తన పేరు చేర్చుటకు దరఖాస్తు చేసుకున్నారు. గతంలో సొసైటీ అధ్యక్షురాలు కల్పనకు అనేక మార్లు విన్నవించుకున్నప్పటికిని ఏమాత్రం స్పందించడం లేదు. కావున డీ.సీ.ఒ కు ఫిర్యాదు చేయగా నా పేరు ఎక్కించాలని సొసైటీ అధ్యక్షురాలును ఆదేశించిన ఆమె పట్టించుకోవడం లేదు. కావున ఒక గిరిజన మహిళ అయిన నాపేరును సొసైటీలో ఎక్కించాలని అభ్యర్థించగా డీ.సీ.ఓ కు ఎండాస్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

ఉమ్మడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, 26 అక్టోబర్ (వార్త సంధ్య)
ఎస్ఐఆర్--2026 ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఓటరు దరఖాస్తుల పరిష్కారం, సంబంధిత రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్--2026 ప్రక్రియ పురోగతి, ఓటరు దరఖాస్తుల పరిష్కారం, శాసనమండలి నియోజకవర్గ ఓటరు నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడీఓసీ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసుల ప్రక్రియను వచ్చే వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనర్హులుగా గుర్తించిన ఓటర్ల జాబితాకు సంబంధించిన వివరాలను తగిన ఆధారాలతో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా పేర్కొంటూ తప్పనిసరిగా స్పీకింగ్ ఆర్డర్లు జారీ చేయాలని ఆదేశించారు. ఫారం--6, ఫారం--7, ఫారం--8 కింద అందిన దరఖాస్తులను నవంబర్ 5వ తేదీలోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. బూత్‌స్థాయి అధికారులు బీఎల్ఓలు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు తమ కార్యాలయాల్లో ఎస్ఐఆర్--2026కు సంబంధించిన రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించి, భద్రపరచాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంలో నిబంధనలను పాటిస్తూ, అవసరమైన రికార్డులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాసనమండలి నియోజకవర్గ ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు. పట్టభద్రుల ఓటరు నమోదు కోసం అందిన ఫారం--18 దరఖాస్తులను పరిశీలించి, అర్హతలను నిర్ధారిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలనలో ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించిన నివేదికను పత్రికలు, ప్రసార మాధ్యమాలకు అందించాలని సూచించారు. సహాయ ఎన్నికల నమోదు అధికారులు, నియమిత అధికారుల కార్యాలయాల్లోని నోటీసు బోర్డులపై కూడా సంబంధిత నివేదికను ప్రదర్శించాలని ఆదేశించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వార్తసంధ్య
www.vaarthasandhya.com

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

-జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

ఉమ్మడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, 26, అక్టోబర్(వార్త సంధ్య)
సుజాతనగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు శాతం, తరగతి గదుల నిర్వహణ, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతంపై ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పండుగ సెలవుల అనంతరం పాఠశాలకు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం 8వ తరగతి ఏ, బి సెక్షన్ల తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులను పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను చదవాలని కోరడంతో పాటు, చదివిన అంశాలను తెలుగులో వివరించాలని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది విద్యార్థులు ఆంగ్ల పాఠ్యాంశాలను చదవడంలో, వాటి అర్థాన్ని వివరించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆంగ్ల ఉపాధ్యాయుడిని ఆదేశించారు.విద్యార్థులు పాఠ్యాంశాలను చదవడం మాత్రమే కాకుండా, వాటిలోని విషయాలను అర్థం చేసుకుని తమ మాటల్లో వివరించే సామర్థ్యాన్ని పెంపొందించాలన్నారు. ఇందుకు అనుగుణంగా బోధనా పద్ధతులను మెరుగుపరచాలని, విద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం అంచనా వేస్తూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.8వ తరగతి ఏ సెక్షన్‌లో ఫిజిక్స్ పాఠం జరుగుతున్న సమయంలో తరగతి గదిని సందర్శించిన కలెక్టర్, పాఠ్యాంశానికి సంబంధించిన ప్రశ్నలను విద్యార్థులను అడిగారు. విద్యార్థులు ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పడంతో వారిని అభినందించారు. పాఠ్యాంశాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించేలా బోధన సాగాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్మూర్తితో మాట్లాడుతూ, తరగతి గదుల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో బోధించాలని ఆదేశించారు. అవసరమైన పాఠ్యాంశాలపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, విద్యార్థుల్లో చదవడం, అర్థం చేసుకోవడం, విషయాలను విశ్లేషించి వివరించడం వంటి నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. విద్యార్థులు మరింత ఆసక్తితో చదువుకునేలా ప్రోత్సహిస్తూ, మెరుగైన విద్యా ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని స్పష్టం చేశారు.అనంతరం పాఠశాలలోని భవన సముదాయం, సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సైన్స్ ల్యాబ్‌కు ప్రవేశ మార్గం, మెట్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు నాణ్యమైన విద్య అందించే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)అక్టోబర్ 26.
సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యకు విలువ, యువతకు ఉపాధి ఉద్యోగులకు న్యాయం ప్రతి పట్టభద్రుడికి గౌరవం లభించేదా కృషి చేస్తారని చెప్పారు ప్రభుత్వ శాఖల్లో కాయల భర్తీకి సంబంధించి పట్టబదుల సమస్యలను సంబంధించి ప్రభుత్వ విభాగాల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు ఉద్యోగ నియమక ప్రక్రియలో జాప్యం పరీక్షల నిర్వహణ ఫలితాల ప్రకటన నియమక ఉత్తర్వులు జారీ వంటి అంశాలపై నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరుగుతుందని ఆయన చెప్పారు పోటీ పరీక్ష సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు గ్రంథాలయాలు అధ్యయన కేంద్రాలు డిజిటల్ వనరు కెరియర్ మార్గదర్శకత్వం అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేయడం జరుగుతుందని ఉద్యోగ నోటిఫికేషన్లు అర్హత దరఖాస్తుల విధానాలు పరీక్ష సమాచారం సకాలంలో అందేలా సమాచార వేదికల ఏర్పాటుకు ప్రయత్నించడం ప్రైవేట్ రంగాల్లోనూ స్థానిక పట్టబద్ధులకు ఉపాధి అవకాశాలు పెరిగేలా పరిశ్రమలు, విద్యాసంస్థలు ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయానికి కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు చదువుకు తగ్గ ఉద్యోగం యువతకు ఆత్మగౌరవం డిగ్రీ పూర్తి చేసిన యువతులు ఉన్న నైపుణ్యాన్ని పెంపొందించేందుకు శిక్షణ కార్యక్రమాల కోసం కృషి చేయడం సాంకేతిక పరిజ్ఞానం డిజిటల్ నైపుణ్యాలు కమ్యూనికేషన్ పర్యములకు అవసరమైన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు పోటీ పరీక్షలతో పాటు స్వయం ఉపాధి పాఠశాలగా ఎదగడానికి యువతకు మార్గదర్శకాలు ఇవ్వడం జరుగుతుందని ఉద్యోగాలు నైపుణ్యం శిక్షణ

సంస్థలు పరిశ్రమల మధ్య అనుసంధానాన్ని నిరుపరిచేందుకు సంబంధిత వేదికలను ప్రోత్సహించడం గ్రామీణ ప్రాంతాల పట్టబదులను పట్న ప్రాంతాల యువతతో సమానంగా అవకాశం పొందేలా ఈ ప్రత్యేక ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు ప్రభుత్వ ఉద్యోగాలు ఎదుర్కొంటున్న సంబంధిత సమస్యల సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లడం పదోన్నతులు బదిలీలు పెండింగ్ సమస్యలు సర్వీస్ నిబంధనలు సంబంధించి అంశాలపై చట్టబద్ధమైన పరిష్కారాల కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి వారి హక్కుల వేతనాలు ఉద్యోగ భద్రత సంబంధించి అంశాలపై ప్రభుత్వం తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు ఉద్యోగుల సమస్యలపై సంఘాలు ప్రతినిధులతో నిరంతరం చర్చిస్తూ పరిష్కారం మార్గాల అన్వేషించడం జరుగుతుందని విద్య వ్యవస్థలో నాణ్యత ప్రతి విద్యార్థికి అవకాశం లభించేలా కృషి చేయడం జరుగుతుందని ఉన్నత విద్యను ఆర్థిక ఇబ్బందుల వల్ల కొనసాగించలేని విద్యార్థుల సమస్యలను సమలిత శాఖల ద్వారా దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని స్కాలర్షిప్లు ఫీజు రీఎంబర్స్మెంట్ వంటి విద్య సహాయ పథకాల అమలు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కృషి చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు ప్రభుత్వ కళాశాలలో కెరియర్ మార్గదర్శకత్వం ఉద్యోగ నైపుణ్య నైపుణ్యత శిక్షణ ప్రాధాన్యం కల్పించడం గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్య పరిశోధన పోటీ పరీక్షలు సమాన అవకాశాలు కల్పించే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు సమస్యలను నిరంతరం వేదిక సమస్యలు తెలియజేసేందుకు నియోజకవర్గ స్థాయిల్లో సంప్రదింపుల వేదిక ఏర్పాటు చేయడం నిరుద్యోగుల ఉద్యోగులు ఉపాధ్యాయులు అధ్యాపకులు ప్రవేట్ రంగ నిపులతో క్రమశిక్షణ సమావేశం నిర్వహించడం అన్య సమస్యలు పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు పిలిచి పరిష్కరించడం జరుగుతుందని పట్టబదల సమస్యలపై చేపట్టే చీరలు సాధించిన పురోగతి ప్రజలకు క్రమం తప్పకుండా తెలియజేయడం జరుగుతుందని మహిళ పట్టరులకు సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు గ్రామీణ పట్టభద్రుల ప్రత్యేక స్థానం కల్పించేందుకు మార్గదర్శకాలను అందించేందుకు కృషి చేస్తానని ఆయన వివరించారు పారదర్శకత్వ నా పనితీరులో మెరుగుదనం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు పట్టభద్రుల పక్షాన ఉండి పోరాటం చేస్తానని ఆయన చెప్పారు డివిజనల్ స్థాయి అధికారిగా ప్రజలకు సేవలు అందించడం జరిగిందని ఆయన చెప్పారు అంతకంటే ముందు ఉపాధ్యాయుడుగా విద్యార్థులకు సేవలు అందించాలని ఆయన చెప్పారు 10 సంవత్సరాలు ఉండగానే ఉద్యోగానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఆయన తెలిపారు వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని ఆయన చెప్పారు

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను కలిసిన సింగరేణి మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు

-ఎస్సీ వర్గీకరణ, సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యలపై చర్చ

సింగరేణి ప్రతినిధి, అక్టోబర్ 26 (వార్త సంధ్య):
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను సింగరేణి మండల ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్పీ) నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సామాజిక, ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేసి, అణగారిన వర్గాలకు రిజర్వేషన్ల ఫలాలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరంపై చర్చించారు. అలాగే పేదలు, దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులకు అందాల్సిన పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను వివరించారు. సింగరేణి మండల పరిధిలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, కార్మికులు, నిర్వాసితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడం వంటి అంశాలను మంద కృష్ణ మాదిగ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామీణ స్థాయిలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కమిటీలను మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కృషి చేయాలని నాయకులు చర్చించారు. నాయకులు వివరించిన సమస్యలపై మంద కృష్ణ మాదిగ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల సాధనకు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కాంపాటి రవి, ప్రధాన కార్యదర్శి రాయల శ్రీనివాస్, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు రాయల నరేందర్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సీనియర్ నాయకులు అదేర్ల అంజయ్య, కేశగాని బాలకృష్ణ, అదేర్ల రామారావు, కాప ప్రసాద్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజు మాజీ ఎమ్మెల్యే సండ్రతో కలిసి ఖమ్మంలో హనుమాన్ ఏజెన్సీస్ కు ప్రారంభోత్సవం చేశారు

హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) అక్టోబర్ 26.
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలిసి సోమవారం ఖమ్మం బురహాన్ పురంలో హనుమాన్ ఏజెన్సీస్ కు ప్రారంభోత్సవం చేశారు.అజిత ఎలక్ట్రికల్ అండ్ ఎంటర్ ప్రైజెస్ యజమాని మద్దికుంట్ల రంగారెడ్డి బురహాన్ పురం హనుమాన్ టెంపుల్ వెనుక నెలకొల్పిన ఏజెన్సీస్ ప్రారంభోత్సవానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టారు, రంగారెడ్డి,ఆయన కుటుంబ సభ్యులకు శుభాభినందనలు తెలిపారు.ఈ శుభ కార్యానికి హాజరైన ఎంపీ రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యే వెంకటవీరయ్య,ప్రముఖ వ్యాపారవేత్త వేములపల్లి వెంకటేశ్వర రావులను రంగారెడ్డి సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు.

రామాయణ రచనతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన ఆదికవి వాల్మీకి మహర్షి

-జిల్లా కలెక్టర్ అంకిత్

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, 26, అక్టోబర్(వార్త సంధ్య
జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడిఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై, వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, రామాయణాన్ని రచించి ప్రపంచానికి గొప్ప సందేశాన్ని అందించిన ఆదికవి వాల్మీకి మహర్షి చరిత్ర చిరస్మరణీయమని అన్నారు. ప్రపంచం ఉన్నంతకాలం రామాయణం, వాల్మీకి మహర్షి చరిత్ర ప్రజలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు . భారతీయ ఇతిహాసాల్లో రామాయణానికి విశిష్టమైన స్థానం ఉందని, మహాభారతం కూడా మరో గొప్ప ఇతిహాసమని తెలిపారు. వాల్మీకి మహర్షి జీవిత ప్రయాణం, ఆయన సాధించిన పరివర్తన ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని కలెక్టర్ అన్నారు. ఆయన రచనల ద్వారా ప్రేరణ పొంది అనేక మంది కవులుగా, రచయితలుగా ఎదిగారని అన్నారు . మన గొప్ప ఇతిహాసాల్లోని నీతి, ధర్మం, మానవీయ విలువలను నేటి తరానికి, ముఖ్యంగా పిల్లలకు అర్థమయ్యే రీతిలో వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా యువతలో స్ఫూర్తి, మంచి ఆలోచనలు, నైతిక విలువలు పెంపొందుతాయని తెలిపారు. వాల్మీకి మహర్షి వంటి మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, బీసీ సంఘాల నాయకులు నందకిషోర్, సాంబయ్య, శ్రీనివాసు, రాంబాబు, బి.శ్రీనివాస్, మాధురి, జయశ్రీ, జమలపురం సత్యనారాయణ, డి.సత్యనారాయణ, రమేష్, జయమ్మ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట డివిజన్‌లో దోమల బెడదపై ప్రజావాణిలో నిరసన

ఎల్బీనగర్ ప్రతినిధి, అక్టోబర్ 26 (వార్త సంధ్య):
ఈరోజు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో, కొత్తపేట డివిజన్ పరిధిలో విపరీతంగా పెరుగుతున్న దోమల బెడదపై స్థానిక మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ బీజేపీ కార్యకర్తలతో కలిసి కార్యాలయంలో కూర్చొని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కొత్తపేట డివిజన్ పరిధిలోని పలు కాలనీల ప్రజలు దోమల తీవ్రత కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉండటంతో ప్రజల ఆరోగ్యంపై ఆందోళన నెలకొంది. ఈ సమస్యపై తక్షణమే స్పందించి డివిజన్‌లోని అన్ని కాలనీలలో విస్తృతంగా ఫాగింగ్ నిర్వహించాలని, దోమల లార్వా నివారణ చర్యలు చేపట్టాలని, చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను శుభ్రం చేయాలని, నిల్వ నీటిని తొలగించి పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ శ్రీనివాస్ ఎంటమాలజీ డిపార్ట్మెంట్ రాంబాబు యు బి డి సెక్షన్ లోకేష్ వెటర్నరీ డిపార్ట్మెంట్ రంజిత్ , ఇంజనీరింగ్ సెక్షన్ కవిత ఎలక్ట్రికల్ సెక్షన్ శ్రవణ్ మరియు కొత్తపేట్ డివిజన్ బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

సంపాదకీయం

వైటీపీఎస్‌పై సోయిలేని సర్కార్

రామగుండం ప్లాంటును 2020లో స్క్రాప్ చేశారు. అక్కడే ప్రస్తుత 800 మెగావాట్ల ప్లాంటును నిర్మించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం మనకు రావాల్సిన 450 మెగావాట్ల దిగువ సీలేరును కేంద్ర ప్రభుత్వం అన్యాయంగా ఆంధ్రకు కేటాయించిన ఏడు మండలాల్లో భాగంగా తరలిపోయింది. నెల్లూరులోని దామోదరం సంజీవయ్య థర్మల్ స్టేషన్ నుంచి మనకు రావాల్సిన 440 మెగావాట్లు రాకుండా నిలిపివేశారు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు. మొత్తంగా తెలంగాణకు రావాల్సిన 890 మెగావాట్లు రాకుండా పోయింది. తెలంగాణ ప్రజలు, రైతులు, పారిశ్రామికవేత్తలు, కరెంట్ కోతలతో అల్లాడిపోతున్న నేపథ్యంలో జెన్‌కోను పరిపుష్టం చేసి విద్యుత్తు ఉత్పత్తి విషయంలో స్వయం సమృద్ధి సాధించడానికి చేపట్టిన ప్రాజెక్టు యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్. ఈ ప్రాజెక్టును నల్లగొండ జిల్లా దామరచర్లలో నెలకొల్పే నిర్ణయం తీసుకోవడానికి ముందు పాండురంగాపురం, పునుకుడు చెల్క గ్రామాలను ప్రభుత్వం పరిశీలించింది. ఇవి కేటీపీఎస్‌కు సమీపంలోనే ఉండడం, కిన్నెరసాని అభయారణ్యం కావడంతో పరిగణనలోకి తీసుకోలేదు. అంతేకాకుండా వ్యవసాయ యోగ్యం కాని భూమి అందుబాటులో లేకపోవడం పర్యావరణ, అటవీ అనుమతులు పొందడానికి అనుకూలంగా లేకపోవడం మరొక కారణం. దామరచర్ల ప్రాంతాన్ని ఎంపిక చేయడానికి ప్రధాన కారణాల్లో వ్యవసాయ యోగ్యంకాని 4,576 ఎకరాల భూమి అందుబాటులో ఉండడం. కేవలం 5 కిలో మీటర్ల దూరంలోనే కృష్ణానది ఉండడం. అవసరమైన యంత్రాలను దిగుమతి చేసుకోవడానికి సమీపంలో కాకినాడ నౌకాశ్రయం ఉండడం. 7 కిలోమీటర్ల దూరంలోనే నార్కట్‌పల్లి-అద్దంకి రహదారి. 5 కి.మీలో విష్ణుపురం రైల్వేస్టేషన్ ఉండడం. కేంద్ర పర్యావరణ అటవీ నోటిఫికేషన్‌లో ఈ ప్రాంతం క్యాటగిరీ 'ఏ'లో ఉండడంతో పర్యావరణ, అటవీ అనుమతులు సులభతరం అయ్యాయి. ఉత్పత్తి కేంద్రం నుంచి వెలువడే వ్యర్థాలు, ఫ్లైయాష్‌ను ముడిసరుకుగా వాడుకునే సిమెంట్ కర్మాగారాలు సుమారు 22కు పైగా ఇదే ప్రాంతంలో ఉన్నాయి. విద్యుత్తు డిమాండ్‌కు అతి సమీపంలోనే ప్లాంటును నిర్మించడం, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్, పరిసర ప్రాంతాలకు 150 కి.మీ. లోపే ఉన్నది. ప్రస్తుతం ఉన్న థర్మల్ ప్లాంట్లు హైదరాబాద్ నగరానికి, డిమాండ్‌కు సుమారు 300 కిలోమీటర్లకు పైగా దూరంలో గోదావరి నదీ పరివాహక ప్రాంతంలోనే ఉన్నాయి. రామగుండం ప్రాంతంలో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ఇప్పటికే 8,000 మెగావాట్ల సామర్థ్యం గల పవర్ ప్లాంట్లు ఒకే దగ్గర కేంద్రీకృతమై ఉన్నాయి. డిమాండ్‌కు దూరంగా ఒకేచోట నిర్మించడం సహేతుకం కాదు. ఇక్కడ 7 ఉపరితల గనులు, 13 భూగర్భ గనులు, 1,200 మెగావాట్ల సింగరేణి ఉత్పత్తి కేంద్రం, సిమెంట్ ఫ్యాక్టరీ, ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటి పరిశ్రమల వలన సుమారు నలభై మిలియన్ టన్నుల బొగ్గు మండుతున్నది. వీటికి తోడు కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ 1,800 మె.వా, కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ 1,100 మె.వా, భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ 1,080 మె.వా, సింగరేణి ఆధ్వర్యంలోని జైపూర్ పవర్ ప్లాంట్లు అన్నీ గోదావరి నదీ పరివాహక ప్రాంతంలోనే ఉన్నాయి. ఎప్పుడైనా ప్రకృతి విపత్తు సంభవిస్తే, గ్రిడ్ భద్రతా దృష్ట్యా కూడా ఇతర ప్రాంతాల్లో ప్రాజెక్టును నెలకొల్పడం అవసరం. కర్నాటకలోని రాయచూర్, బళ్లారి, ఏపీలోని విజయవాడ నార్ల తాతారావు పవర్ స్టేషన్, రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్, కడప జిల్లా మద్దునూరు పిట్‌హెడ్ ప్లాంట్లు కావనే విషయం గమనార్హం. కానీ కృష్ణా పరీవాహక ప్రాంతమైన దామరచర్లలో విధానపరమైన భద్రత దృష్ట్యా నిర్మించిన ప్రాజెక్టుగా వైటీపీఎస్‌ను చూడాలి. కేటీపీఎస్‌కు జీ10/జీ11 గ్రేడ్, భద్రాద్రి థర్మల్ ప్లాంటుకు జీ9/జీ10 గ్రేడ్, యాదాద్రి థర్మల్ ప్లాంటుకు జీ9 గ్రేడ్ బొగ్గును కేటాయిస్తూ సింగరేణి, జెన్‌కు మధ్య ఒప్పందం కుదిరింది. యాదాద్రి ప్లాంటులోని బాయిలర్లు నాణ్యమైన 'ఫ్యూయల్ ఫ్లెక్సీ బాయిలర్లు'. వీటి గ్రాస్ కెలోరిఫిక్ వాల్యూ 3,300-5,500 కిలో కేలరీల బొగ్గును ఉపయోగించుకునే విధంగా బాయిలర్లను డిజైన్ చేశారు. బాయిలర్లను దేశీయ బొగ్గు, విదేశీ బొగ్గు లేదా రెండింటి మిశ్రమం ద్వారా కూడా మండించవచ్చు. సింగరేణి సరఫరా చేస్తున్న నాసిరకం బొగ్గు వలన 2024 ఏప్రిల్ నుంచి 2026 జూన్ వరకు 27 నెలల్లో 9,593 మి.యూ ఉత్పత్తి నష్టం జరిగినట్టు జెన్‌కో చెప్తున్నది. అయితే, ఇది సింగరేణి బొగ్గు గనుల ఓవర్ బర్డెన్ ఎక్కువగా ఉండడం ధరల్లో వ్యత్యాసానికి కారణం కావచ్చు. వైటీపీఎస్‌ను బీహెచ్ఈఎల్ నిర్మిస్తున్నది. ఎన్టీపీసీ పవర్ ప్లాంట్లు, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో అదానీ కంపెనీ నిర్మిస్తున్న పవర్ ప్లాంట్లు కూడా బీహెచ్ఈఎల్ ఆధ్వర్యంలోనే నడుస్తున్నాయి. వైటీపీఎస్ డిజైన్ కన్సల్టెంట్‌గా టాటా కన్సల్టెంట్ ఇంజినీర్స్ కంపెనీ ఉన్నది. ఈ జూన్ మొదటివారంలో జెన్‌కో విజ్ఞప్తి మేరకు ఎన్టీపీసీ నిపుణుల బృందం సందర్శించి డిజైన్‌లో ఎలాంటి లోపాలు లేవని నివేదికలో పేర్కొనట్టు సమాచారం. బొగ్గు పొడిని ఎప్పటికప్పుడు క్లియర్ చేయడం టెయిల్ పుల్లీలు, ఐడ్లర్లు పూర్తిగా బొగ్గు పొడిలో మునిగిపోయి ఉండడం వలన రాపిడికి కన్వేయర్లు, పుల్లీలు చెడిపోతున్నాయని చెప్పినట్టు తెలుస్తున్నది. చిన్న చిన్న కమీషనింగ్ లోపాలను సరిచేసుకుంటూ కన్వేయర్ సిస్టంను 2,500 టీపీహెచ్ పూర్తి సామర్థ్యంలో నడిపించవచ్చని నివేదికలో పేర్కొన్నట్టు సమాచారం. అదేవిధంగా నూరు శాతం సింగరేణి బొగ్గును వినియోగించినప్పుడు అధికంగా బూడిద వెలువడే అవకాశం ఉన్నదని, ఆ కారణంగానే యాష్ డిస్పోజబుల్ సిస్టం కూడా 3,300 జీసీవీకి తగినట్టు డిజైన్ చేసినట్టు నివేదికలో పొందుపర్చారు. అందులో భాగంగానే బాటం యాష్ హాపర్ (బీఏహెచ్)ను మూడు 'వీ'ల ఆకారంలో డిజైన్ చేశారు. దీని వలన బూడిదను డిస్పోజ్ చేయడం సులభతరం అవుతుంది. కన్వేయర్ సిస్టంలోని 'ఛూట్' అలైన్మెంట్లు మార్చుకోవడం, బొగ్గు నిల్వలను స్థిరపరచుకోవడం లాంటి సూచనలతో పాటు యాష్ హ్యాండ్లింగ్ ప్లాంటు బాగుందని పేర్కొన్నట్లు తెలుస్తున్నది. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పూర్తి సామర్థ్యం మేరకు సిబ్బందిని, ఇంజినీర్లను శాశ్వత ప్రాతిపదికన నియమించడం, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ మార్గదర్శకాల ప్రకారం బొగ్గు నిల్వలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజోపయోగకరంగా మలచుకోవాలి. ఎల్‌నినోతో దేశవ్యాప్తంగా కరెంట్‌కు కరువు ఏర్పడిన ప్రస్తుత కాలంలో 4,000 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు అందుబాటులోకి రావడం ఆషామాషీ కాదు. మార్కెట్లో యూనిట్ రూ.15 పెట్టినా దొరుకని పరిస్థితుల్లో.. తమిళనాడు రూ.37కు కొనుగోలు చేస్తున్న గడ్డుకాలంలో రూ.6.65కే యూనిట్ లభించే యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ విలువ అమూల్యం. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వైటీపీఎస్‌ను సమర్థవంతంగా వినియోగించుకోకుండా కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు యోచించడం ఎంతవరకు సమంజసం? ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం వద్ద సరైన ప్రణాళిక లేదు. విద్యుత్తు ఉత్పత్తిలో అంతరాయాలు, ప్రత్యామ్నాయాల ఏర్పాట్లపై ఆలోచించలేదు. దీంతో లేకపోవడం తో రైతులు విలవిల్లాడుతున్నారు. వైటీపీఎస్ పట్ల అలసత్వ మే ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనం.

లోపాల ఆసరాతో 'సైబర్' దోపిడీ

హైదరాబాద్ లోని ఒక నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్‌బిఎఫ్‌సి) కంప్యూటర్ వ్యవస్థ లోని లోపాలను ఆసరా చేసుకుని సైబర్ నేరగాళ్లు సుమారు రూ. 3.34 కోట్లను అక్రమంగా బదిలీ చేయడం సంచలనం కలిగించింది. ఈ అక్రమ వ్యవహారం సమాచారం సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు అందిన తర్వాత కేవలం రూ. 40 లక్షలను మాత్రమే నిలిపివేయగలిగారు. కంపెనీకి చెందిన కంప్యూటర్ వ్యవస్థలు లేదా ఎపిఐలు (అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేసెస్) అనుమతి లేకుండా అనుసంధానం అయి ఉండవచ్చని, లేదా వాటి లోని లోపాలను దుర్వినియోగం చేసి ఉండవచ్చని, ఆ విధంగా అనధికారికంగా డబ్బు బదిలీలు జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. ఎపిఐ అనేది రెండు సాఫ్ట్‌వేర్ వ్యవస్థలు పరస్పరం సమాచారాన్ని మార్పిడి చేసుకోవడానికి, నిర్దిష్ట పనులను నిర్వహించడానికి ఉపయోగించే సాంకేతిక మార్గం. అలాంటి వ్యవస్థ లోకి అనధికారికంగా ప్రవేశిస్తే తగిన భద్రతా నియంత్రణలు ఉండవు సరికదా, చెల్లింపులు దుర్వినియోగమవుతాయి. ఈ ఎన్‌బిఎఫ్‌సి కంప్యూటర్ సిస్టమ్ లాగ్‌లు, ఎపిఐ లాగ్‌లు, బ్యాంకు స్టేట్‌మెంట్లు, లావాదేవీల రికార్డులు, కంపెనీ అంతర్గత నివేదికలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ సంఘటన నుంచి ఫైనాన్స్ కంపెనీలు, బ్యాంకులు, డిజిటల్ చెల్లింపుల సంస్థలు ఎలాంటి భద్రత పాటించాలో తెలుసుకోవలసి ఉంది. ఎపిఐ భద్రత, బహుళ స్థాయి ధ్రువీకరణ, ఒక్కసారిగా జరిగే అసాధారణ లావాదేవీలపై నిరంతర పర్యవేక్షణ , నియంత్రణ వ్యవస్థలను బలోపేతం చేయడం ముఖ్యం. ఇలాంటి సైబర్ నేరాలు ఇటీవల పెరిగాయని గూగుల్ థ్రెట్ ఇంటెలిజెన్స్ గ్రూపు నిపుణులు కొద్ది రోజుల క్రితం హెచ్చరించిన సంగతి ఇప్పుడు గుర్తు తెచ్చుకోవలసి ఉంటుంది. ప్రముఖ కంపెనీల ఎఐ సేవల లాగిన్ వివరాలను దొంగిలించి, కార్పొరేట్ సర్వర్ల లోకి చొరబడి, వాటి కంప్యూటింగ్ సామర్థ్యాలను వినియోగించుకుంటున్నారని గూగుల్ హెచ్చరించింది. ఇక్కడ హైదరాబాద్‌లో కూడా ఎన్‌బిఎఫ్‌సి కంప్యూటర్ వ్యవస్థ లోపాలే సైబర్ నేరగాళ్లకు ఆసరా అయ్యాయి. 20192025 వరకు 67.32 లక్షల సైబర్ నేరాల కేసులు నమోదయ్యాయి. వీటిలో రెండింట మూడొంతులు అంటే 43.22 లక్షల కేసులు గత రెండేళ్ల లోనే నమోదు కావడం విశేషం. గత ఆరేళ్లలో సైబర్ మోసాల ద్వారా సుమారు రూ. 55,000 కోట్లు బాధితులు నష్టపోయారు. ఈ నష్టాల్లో దాదాపు 8 శాతం సైబర్ అరెస్ట్ మోసాలకు సంబంధించినవి. అదే విధంగా ట్రేడింగ్‌కు సంబంధించిన మోసాలు కూడా పెరుగుతున్నాయి. వ్యక్తిగత స్థాయిలో జరిగే ఆర్థిక నష్టాలతోపాటు దేశానికి వ్యతిరేకంగా శత్రుదేశాలు సాగిస్తున్న డిజిటల్ యుద్ధం కారణంగా ప్రభుత్వ సంస్థలు తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్నాయి. విమానాశ్రయాలు, ప్రాజెక్టులు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు వంటి కీలకమైన మౌలిక సదుపాయాల వ్యవస్థలు పొరుగు దేశాల నుంచి నిరంతరం సైబర్ దాడుల ముప్పును ఎదుర్కొంటున్నాయి. రోజురోజుకూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుండగా, అంతకన్న వేగంగా సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. కృత్రిమ మేధ సహాయంతో జరిగే సైబర్ దాడులను గుర్తించడం, వాటిని నివారించడం చాలా కష్టంగా మారుతోంది. సైబర్ నేరగాళ్లు సైబర్ సెక్యూరిటీ కనిపెట్టలేని విధంగా నిరంతరం తమ కోడ్‌ను మార్చుకునే మాల్‌వేర్‌ను సృష్టిస్తున్నారు. ఇప్పుడు అందుబాటులో ఉన్న ఎఐ టూల్స్ సహాయంతో సాఫ్ట్‌వేర్ లోని లోపాలను అందరి కన్నా ముందుగా పసిగట్టి దాడులకు పాల్పడుతున్నారు. సైబర్ ముప్పులను నివారించడానికి ప్రభుత్వం అనేక ఆవిష్కరణలను ప్రవేశపెట్టింది. ఇండియా ఎఐ మిషన్‌తోపాటు ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్‌టీమ్ (సిఇఆర్‌టిఇన్) వ్యవస్థను బలోపేతం చేసింది. సైబర్ దాడుల నుండి డేటాను కాపాడుకోవడానికి సిఇఆర్‌టిఇన్ వంటి ప్రభుత్వ సంస్థలు భద్రతా లోపాలను గంటల వ్యవధిలోనే పరిష్కరించాలన్న నిబంధనలు తీసుకు వచ్చారు. ఏ దేశంపై ఆధారపడకుండా స్వంతంగా కృత్రిమ మేధ సాంకేతికతను భారత్ అభివృద్ధి చేస్తోంది. రూ. 10,300 కోట్లకు పైగా బడ్జెట్‌తో ఇండియా ఎఐ మిషన్‌ను కేంద్రం ప్రారంభించింది. లక్షలాది మందికి ఉపయోగపడేలా జిపియు కంప్యూటింగ్ (గ్రాఫింగ్ ప్రోసెసింగ్ యూనిట్), స్టార్టప్ ఫండింగ్ వ్యవస్థలను అందుబాటు లోకి తెస్తోంది. ఇన్ని ప్రయత్నాలు జరుగుతున్నా సైబర్ దాడులు వ్యూహాత్మకంగా జరుగుతుండడం విచారకరం.

కాక్రోచ్‌ల శాంతి, మోదీ హింస!

భారతదేశ ప్రజలకు, ప్రపంచానికి ఒక విషయం ఈ సరికి స్పష్టమైపోయింది. కాక్రోచ్‌లది పూర్తిగా శాంతిమార్గం. మోదీ ప్రభుత్వానికి పూర్తి హింసామార్గం. ఈ విషయాన్ని దేశ విదేశాల్లోని వ్యాఖ్యాతలు అనునిత్యం ఎత్తిచూపుతుండగా, ఐక్యరాజ్య సమితి వంటి సంస్థ సైతం అసాధారణ రీతిలో కేవలం పన్నెండు రోజుల్లో మూడుసార్లు ఇక్కడ హక్కుల అణచివేత గురించి మాట్లాడింది. మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఒత్తిడికి లోనవుతూ దీనినంతా నిరాకరిస్తూనే, మరొకవైపు తన అణచివేతలను యథాప్రకారం కొనసాగిస్తున్నది. ఇదొక క్లాసిక్ నియంతృత్వం వంటిది. అకడమిక్ పరిభాషలో చెప్పాలంటే 'ఎన్నికైన నియంతృత్వం' (ఎలెక్టెడ్ ఆటోక్రసీ) అన్నమాట. ఈ తరహా వ్యవస్థల్లో ఎన్నికలు జరుగుతాయి. స్వేచ్ఛగా కావచ్చు, కాకపోవచ్చు కానీ జరుగుతాయి. 'సర్' వంటి ప్రక్రియ ద్వారా నకిలీ ఎన్నికలు అయినా సరే. అప్పుడది నామ్ కే వాస్తే ప్రజాస్వామ్య ప్రక్రియగా ఒక తంతు అవుతుంది. అది ఎలెక్టెడ్ ఆటోక్రాట్స్‌కు ఒక ముసుగుగా మారుతుంది. ఎన్నికైన అనంతరం వారి నియంతృత్వ ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది.

నియంతృత్వ ప్రయోజనాల్లో మూడు అంశాలుంటాయి. కనీసం మోదీకి సంబంధించి అట్లా ఉన్నాయి. ఒకటి, తన సొంత అధికారం. రెండు, తనను బలపరచే, తాను కూడా తోడ్పాటునిచ్చే ఆర్థికవర్గాల అవసరాలు. మూడు, తన సైద్ధాంతిక భూమి అయిన సంఘ్ పరివార్ లక్ష్యాలు ముందుకుపోవటం. ఈ మూడింటిని శాంతియుత పద్ధతుల్లో కూడా నెరవేర్చుకోవచ్చు. కానీ ఒక్కోసారి హింసాత్మకంగా ఆ పని చేయవలసి వస్తుంది. సమాజంలో చైతన్యాలు పెరిగి, ఈ తరహా ప్రణాళికలకు ప్రతిఘటన ఎదురైనప్పుడు. ప్రస్తుతం కాక్రోచ్‌ల విషయమై మోదీ ప్రభుత్వం చేస్తున్నది. అట్లా చేయడానికి కారణం, మోదీ ప్రభుత్వానికి అంతన్నా మార్గాంతరం లేకుండాపోయింది. ఇంగ్లీషులో 'పెయింటింగ్ వన్ సెల్ఫ్ ఇన్ టు ఏ కార్నర్' అనే మాట ఉన్నది. అనగా ఒక మనిషి ఒక గది నేలకు రంగు వేయడం ఒక మూలన మొదలుపెట్టి గుమ్మం వైపు వెళ్లడానికి బదులు, గుమ్మం దగ్గర మొదలై ఒక మూలకు వెళ్లడమన్నమాట. అప్పు డు ఆ మూలన చిక్కుకుని ఎట్లా బయటకు వెళ్లా లో తెలియకపోవటం వంటిది. మోదీ కూడా అ టువంటి మార్గాంతరంలేని స్థితిని తానే సృష్టించుకున్నారు. ఆ స్థితిని యువతరం, సమాజం ఎత్తిచూపడం ఆయనకు ఆగ్రహాన్ని కలిగిస్తున్నది. అది సమస్య పరిష్కారం కాదు. అయినా ఆగ్రహావేశంతో కాక్రోచ్‌లపై హింసకు పాల్పడుతున్నారు. పలు విధాలుగా విఫలమవుతున్న మోదీ పార్టీకి, సంఘ్ పరివార్‌కు ఆందోళన మొదలైంది 2024 ఎన్నికల్లో సీట్లు తగ్గడమే గాక సొంత మెజారిటీ రాకపోవడంతో. ఆ విధంగా తనను బలపరిచే ఆర్థికవర్గాలకు కూడా కలవరపాటు కలిగింది. ఆ విధంగా 'సర్' పన్నాగాలు మొదలయ్యాయి. ఆ పేరిట జరుగుతున్న దారుణాలు వెలుగులోకి వస్తూ నిరసనలు మొదలుకాగా, కాక్రోచ్‌లు కూడా ముందుకు రావడంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరగడం, అది అణచివేతలకు దారితీయడం తెలిసిందే. ఆందోళనలు, అణచివేతలు తరచూ జరుగుతుండేవే. ఈ సారి ఒక ముఖ్యమైన తేడా కనిపిస్తున్నది. ఇతరత్రా ఉద్యమకారులకు భిన్నంగా అభిజీత్ దీప్కే నాయకత్వాన సీజేపీ, తమది పూర్తిగా శాంతియుత ఉద్యమమని మొదటిరోజు నుంచి పదేపదే నొక్కి చెప్తున్నది. సాధారణంగా యువతరానికి ఆగ్రహావేశాలు ఎక్కువ. హింసకు కూడా పాల్పడుతుంటారు. అయినప్పటికీ జంతర్ మంతర్ వద్ద వారాల తరబడి వేలాదిమంది రాత్రింబవళ్లు చేరినా, వారివైపు నుంచి చిన్న హింసాత్మక చర్య కూడా చోటు చేసుకోలేదు. తమది గాంధీ మార్గమని, శాంతియుత ఉద్యమమని ప్రతిరోజూ విసుగు లేకుండా ప్రకటిస్తుండిన సీజేపీ నాయకత్వం వారిని అట్లాగే నియంత్రించి అహింసా స్ఫూర్తిని కలిగించింది కూడా. అది అసాధారణమైనది. అందుకే దేశ విదేశాల్లో గుర్తింపును, గౌరవాన్ని పొందింది. సామాజికులు మెచ్చారు. ఇంతవరకు ఏ ఉద్యమాల్లో లేనంతగా యువతులు సైతం పెద్దఎత్తున ధైర్యంగా కదలివచ్చారు. వారిలో ఎందరెందరో దూరప్రాంతాల నుంచి, తల్లిదండ్రులకు చెప్పనైనా చెప్పకుండా. పోలీసుల అణచివేత, దుర్భాషలు, అసభ్య ప్రవర్తనలకు వెరవకుండా. కాక్రోచ్‌ల నాయకత్వం శాంతియుత ఉద్యమమంటూ ప్రకటించడానికి కారణాలున్నాయి. సీజేపీ అగ్రనాయకులైన అభిజీత్ దీప్కే, అశుతోష్ రాంకా, సౌరవ్‌దాస్ ఉన్నత విద్యావంతులు. లోగడ ఆమ్ ఆద్మీ పార్టీలో పని చేసినప్పుడు ప్రభుత్వపు హింస గురించి దేశంలో వివిధ ఘటనలను గమనించారు. ఉద్యమకారులు హింసా చర్యలకు పాల్పడితే పోలీసులకు అణచివేతలు, కేసులు, వేధింపులు మరింత తేలికవుతాయని గమనించారు. తామిప్పుడు తలపెడుతున్న కార్యక్రమాల్లో దేశవ్యాప్తంగా యువకులతోపాటు యువతులకు సంబంధించినవి కూడా అయినందున వారిని సమీకరించాలంటే శాంతియుత మార్గమే సరైనదన్న అభిప్రాయానికి వచ్చారు. ఇతరత్రా కూడా, మొదటి నుంచి గాంధీజీని ప్రస్తావిస్తున్న ఆ ముగ్గురికి శాంతిమార్గమే అనుసరించదగినదనే నమ్మకం కలిగింది. కనుకనే జంతర్ మంతర్ వద్ద ఆ ప్రకారం వ్యవహరించారు. పోలీసులు యువతులు సహా ఎవరిపై ఎంత దమనకాండకు పాల్పడినా భరించారు, శాంతియుతంగా నిరసించారే తప్ప, అన్ని వారాల కాలంలో ఒక్క రాయి కూడా విసరకపోవడం దేశ ఉద్యమాల చరిత్రలో అపూర్వమైనది. మోదీ ప్రభుత్వం వారి డిమాండ్‌ను అంగీకరించినా లేకున్నా యువతరం క్రమశిక్షణను గుర్తించి ప్రశంసించవలసింది. తను కూడా కొన్ని పాఠాలు నేర్చుకోవలసింది. ఆ పని చేయకపోగా పోలీసుల ద్వారా క్రూరంగా వ్యవహరించింది. మగపిల్లలు, ఆడపిల్లలనే తేడా లేకుండా హింసను ప్రయోగించింది. ఆడ పోలీసులతోనూ హింస జరిపించింది. మరింత ధూర్తమైన పనేమిటంటే, యువతుల పట్ల మగ పోలీసు అధికారులు, ఆడ పోలీసులు రౌడీల వలె దుర్భాషలాడుతూ, శారీరకమైన అసభ్య ప్రవర్తనకు దిగజారారు. ఆ భాష, చర్యలు రికార్డు అవుతూ సోషల్ మీడియా ద్వారా దేశ విదేశాలకు చేరి అందరినీ దిగ్భ్రాంతికి గురి చేస్తున్నా, ఎన్ని విమర్శలు వస్తున్నా సిగ్గుపడక, వెరవక, అవే చర్యలు కొనసాగించారు. చివరికి ప్రైవేట్ రౌడీలనూ రంగంలోకి దించారు. దానిని బట్టి, మోదీ ప్రభుత్వం పోలీసులను ఎంతగా హింసకు ఉసిగొల్పిందో అర్థం చేసుకోవచ్చు. అంతకుమించి గ్రహించవలసింది, అట్లా హింసకు ఉసిగొల్పటానికి కారణం ఏమై ఉంటుందన్నది. అది గ్రహించడం కష్టంకాదు. ఆయన ప్రభుత్వం కాక్రోచ్‌లు లేవనెత్తిన అంశాలు, ఉద్యమంతో, అందుకు దేశవ్యాప్తంగా యువతరం నుంచేగాక సమాజం నుంచి వస్తుండిన అనూహ్యమైన స్పందనలతో భయకంపితమైంది. ఓటర్ జాబితాల సవరణ కుంభకోణం ముందుకు వచ్చే సరికి ఆ భయం తారస్థాయికి చేరింది. ఆ అంశం అసలు తమ అధికారాన్నే తలకిందులు చేయగలది. అది ఏ విధంగానో ఇప్పటికే వెల్లడి అయినందున మళ్లీ రాయనక్కరలేదు. ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనగల ఏకైక మార్గం హింస అనేది మోదీ ఎంచుకున్న మార్గం. 'మాతో చర్చలు ఎందుకు జరపరు?' అని కాక్రోచ్ నాయకులు పలుమార్లు కోరినా స్పందించనిది అందువల్లనే. అదే ఎన్నికైన నియంతృత్వపు నికార్సయిన ధోరణి. మోదీ ప్రభుత్వం హింసా విధానం పోలీసు బలగాల వినియోగరూపంలో మాత్రమే కనిపించడంలేదు. శాంతియుత ప్రదర్శనకారులపై నిర్హేతుకమైన రీతిలో కేసులు బనాయించే తీరుకూడా హింసే. ముంబయి నుంచి వచ్చిన సీజేపీ నాయకులను విమానం నుంచే లాగి నిర్బంధించిన దృశ్యాల వంటివి ఎప్పుడూ చూడని దేశ ప్రజలు, ఇతర దేశాలవారు నిర్ఘాంతపోయారు. వారిని జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ల ముందుగాక పోలీస్ మెజిస్ట్రేట్ల ఎదుట హాజరుపరిచి శాంతి బాండ్లపై సంతకాలు చేయించడం కూడా హింసా పద్ధతే. శాంతి పేరిట, ఉద్యమకారులు అసలు తమ రాజ్యాంగబద్ధ నిరసన హక్కులను సైతం వదలుకునేట్టు చేయడమంటే ఏమిటి? ఎటువంటి హింసకు పాల్పడకుండా జాతీయ పతాకాలతో శాంతియుత ప్రదర్శనలు జరపడాన్ని కూడా మోదీ ప్రభుత్వం హింసగా చిత్రీకరిస్తున్నదంటే, స్వయంగా తానే ఎటువంటి హింసకు పాల్పడుతున్నదో దేశమంతా, ప్రపంచమంతా గమనిస్తున్నది. ఆ విధంగా 'విశ్వగురు' నిజస్వరూపం అందరికీ బహిర్గతమైపోయింది. మోదీ అంతిమ భయం ఒకే ఒకటి. ఈ పరిణామాలు తన అధికార భ్రష్టత్వానికి ఎక్కడ దారితీస్తాయోనని. కనుక ఎటువంటి హింసకైనా వెనుకాడరాయన. రాగల కాలంలోనూ ఇదే పని చేయగలరనడంలో సందేహం ఉండనక్కరలేదు.

వార్తసంధ్య
www.vaarthasandhya.com

తుర్కయంజాల్ తార
హాస్పిటల్‌లో విషాదం!

-డెంగ్యూ చికిత్స పొందుతూ 13 ఏళ్ల బాలుడు మృతి

-వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యుల ఆరోపణలు.. మృతదేహంతో ఆసుపత్రి ఎదుట ఆందోళన

-రూ.6 లక్షలకు సెటిల్‌మెంట్ కుదిరినట్లు సమాచారం.. డీఎంహెచ్‌వో చర్యలపై సర్వత్రా ఆసక్తి

తుర్కయంజాల్, అక్టోబర్ 26 (వార్త సంధ్య): తుర్కయంజాల్‌లోని తార హాస్పిటల్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. డెంగ్యూ జ్వరంతో చికిత్స కోసం ఆసుపత్రిలో చేరిన 13 ఏళ్ల బాలుడు పరిస్థితి విషమించి మృతి చెందడం కలకలం రేపింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయాడని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు మృతదేహంతో ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగినట్లు సమాచారం. ఈ ఘటన నేపథ్యంలో ఆసుపత్రి యాజమాన్యం, బాలుడి కుటుంబ సభ్యుల మధ్య చర్చలు జరిగాయని, రూ.6 లక్షలకు సెటిల్‌మెంట్ కుదిరినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వివరాలపై అధికారిక ధ్రువీకరణ రావాల్సి ఉంది. మరోవైపు ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది చర్చనీయాంశంగా మారింది.

పరిస్థితి విషమించడంతో మరో ఆసుపత్రికి..

వివరాల్లోకి వెళితే.. డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న 13 ఏళ్ల బాలుడిని కుటుంబ సభ్యులు తుర్కయంజాల్‌లోని తార హాస్పిటల్‌లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న సమయంలో బాలుడి ఆరోగ్య పరిస్థితి విషమించినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నట్లు సమాచారం. పరిస్థితి తీవ్రంగా మారడంతో బాలుడిని మరో ఆసుపత్రికి తరలించాలని తార హాస్పిటల్ వైద్యులు సూచించినట్లు తెలిసింది.

రెయిన్బో హాస్పిటల్‌లో బాలుడి మృతి

తార హాస్పిటల్ నుంచి బాలుడిని రెయిన్బో హాస్పిటల్‌కు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. అప్పటివరకు తమ బిడ్డ కోలుకుంటాడని ఆశించిన కుటుంబ సభ్యులు బాలుడి మృతితో కన్నీరుమున్నీరయ్యారు. తార హాస్పిటల్‌లో అందించిన వైద్య సేవలపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, వైద్యుల నిర్లక్ష్యమే తమ బిడ్డ మృతికి కారణమని ఆరోపించారు. అయితే బాలుడి మృతికి గల అసలు కారణాలను వైద్య రికార్డులు, సంబంధిత నిపుణుల పరిశీలన ఆధారంగా నిర్ధారించాల్సి ఉంది.

మృతదేహంతో ఆందోళన.. రూ.6 లక్షలకు సెటిల్‌మెంట్?

బాలుడి మృతితో ఆగ్రహానికి గురైన కుటుంబ సభ్యులు మృతదేహాన్ని తార హాస్పిటల్ ఎదుట ఉంచి ఆందోళన చేపట్టినట్లు సమాచారం. తమకు న్యాయం చేయాలని, ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఆసుపత్రి యాజమాన్యం, కుటుంబ సభ్యుల మధ్య చర్చలు జరిగినట్లు, రూ.6 లక్షల మొత్తానికి సెటిల్‌మెంట్ కుదిరినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలు, చెల్లింపుల విధానం, ఇరు పక్షాల అధికారిక స్పందన ఇంకా వెల్లడికావాల్సి ఉంది.

మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో బందోబస్తు?

ఘటన నేపథ్యంలో ఉద్రిక్తతలు తలెత్తకుండా మూడు పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీసులు బందోబస్తు నిర్వహించినట్లు సమాచారం. మైనర్ బాలుడి మృతి ఘటనతో ఆసుపత్రి పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్లు తెలిసింది. ఘటనకు సంబంధించి పోలీసుల అధికారిక ప్రకటన, కేసు నమోదు వివరాలు అందుబాటులోకి రావాల్సి ఉంది.

డీఎంహెచ్‌వో చర్యలపై సర్వత్రా ఆసక్తి

మైనర్ బాలుడి మృతి ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వైద్య నిర్లక్ష్యంపై కుటుంబ సభ్యులు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో సంబంధిత ఆసుపత్రిలో అందించిన చికిత్స, వైద్య రికార్డులు, బాలుడి ఆరోగ్య పరిస్థితి, మరో ఆసుపత్రికి తరలించిన సమయంలో తీసుకున్న చర్యలపై సమగ్ర విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, ఆసుపత్రి యాజమాన్యాలకు అండగా నిలుస్తున్నారా? అన్న సందేహాలను కొందరు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారిక ఆధారాలు వెలుగులోకి రావాల్సి ఉంది. బాలుడి మృతి ఘటనపై డీఎంహెచ్‌వో స్పందించి విచారణకు ఆదేశిస్తారా? వైద్య సేవల్లో నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటారా? అన్నది వేచి చూడాలి. మైనర్ బాలుడి మృతి వెనుక వాస్తవాలను వెలికితీసి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్య శాఖపై ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలేవీ?

ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా పట్టించుకోని అధికారులు!

వందలాది అక్రమ నిర్మాణాలున్నాయంటూ ఆరోపణలు.. కూకట్‌పల్లి జోన్‌పై కమిషనర్ దృష్టి సారించేనా?



హైదరాబాద్ (వార్త సంధ్య): తీరని ప్రజా సమస్యలు.. స్పందించని అధికారులు.. అక్రమ నిర్మాణాలపై అంతులేని ఫిర్యాదులు! కూకట్‌పల్లి జోన్ పరిధిలో భవన నిర్మాణాల అనుమతులు, నిబంధనల ఉల్లంఘనలపై వస్తున్న ఆరోపణలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. స్థానికులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ వాటిపై తీసుకున్న చర్యల వివరాలు స్పష్టంగా తెలియడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం ఎందుకు జరుగుతోంది? క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను తేల్చాల్సిన అధికారులు ఏం చేస్తున్నారు? అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

పేరు మారినా.. పరిస్థితి మారలేదా?

జీహెచ్‌ఎంసీ నుంచి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలోకి మారిన తర్వాత కూడా కూకట్‌పల్లి జోన్‌లో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదుల పరిష్కారం ఆశించిన స్థాయిలో లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పరిపాలనా వ్యవస్థలో మార్పులు వచ్చినా క్షేత్రస్థాయిలో పరిస్థితులు మారలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవన నిర్మాణ అనుమతులు, అదనపు అంతస్తులు, నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న షెడ్లు వంటి అంశాలపై ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఉల్లంఘనలు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే, కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలపై ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించాల్సిన అవసరం ఉంది.

డీసీ అందుబాటులో ఉన్నారా? ఏసీపీ పర్యవేక్షణ ఎక్కడ?

జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాల పర్యవేక్షణ, ఫిర్యాదుల పరిష్కారం, క్షేత్రస్థాయి తనిఖీల నిర్వహణపై సంబంధిత అధికారుల పనితీరును ప్రశ్నిస్తున్నారు. డిప్యూటీ కమిషనర్ (డీసీ) అందుబాటులో ఉండటం లేదని, అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ) క్షేత్రస్థాయి పర్యవేక్షణపై స్పష్టత లేదని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు.
అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునే బాధ్యత ఎవరిది? ఫిర్యాదులు అందిన తర్వాత వాటిని పరిశీలించే అధికారులు ఎవరు? క్షేత్రస్థాయి తనిఖీల నివేదికలు ఎక్కడ ఉన్నాయి? ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువు పాటిస్తున్నారా? అనే ప్రశ్నలకు ఉన్నతాధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

ఫిర్యాదుదారులకు సమాధానాలేవీ?

అక్రమ నిర్మాణాలు, షెడ్లపై ఫిర్యాదులు చేసినప్పటికీ వాటి ప్రస్తుత స్థితిగతులు, తీసుకున్న చర్యల వివరాలు తెలియడం లేదని కొందరు ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదుదారులను బెదిరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలపై స్వతంత్రంగా విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాల్సి ఉంది.
ప్రతి ఫిర్యాదుకు స్వీకరణ సంఖ్య, క్షేత్రస్థాయి తనిఖీ వివరాలు, సంబంధిత అధికారుల నివేదిక, తీసుకున్న చర్యల సమాచారాన్ని అందిస్తే పారదర్శకత పెరుగుతుంది. ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వాటి పరిష్కారంపై ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.
ఆల్విన్ కాలనీలో అక్రమ నిర్మాణాల ఆరోపణలు
ఆల్విన్ కాలనీ సర్కిల్--51 పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్మాణ నిబంధనల ఉల్లంఘనలు జరుగుతున్నాయంటూ ఫిర్యాదులు వచ్చినట్లు సమాచారం. పరిశీలనకు సంబంధించి ప్రస్తావనకు వచ్చిన ప్రాంతాలు, ప్లాట్ నంబర్లు ఇవి:
- ఆల్విన్ కాలనీ: లాస్ట్ బస్ స్టాప్ సమీపంలోని ప్లాట్ నంబర్ 128/సి.
- హైదర్‌నగర్: హెచ్‌ఎంటీ హిల్స్‌లోని ప్లాట్ నంబర్ 422.
- అడ్డగుట్ట సొసైటీ -- వెస్ట్రన్ పార్ట్: ప్లాట్ నంబర్ 101సి.
- అడ్డగుట్ట సొసైటీ -- ఈస్టర్న్ పార్ట్: ప్లాట్ నంబర్లు 101సి, 102సి.

ఈ ప్లాట్లలోని నిర్మాణాలకు సంబంధించి అనుమతులు ఉన్నాయా? మంజూరైన ప్రణాళికల ప్రకారమే నిర్మాణాలు చేపట్టారా? అదనపు అంతస్తులు లేదా ఇతర ఉల్లంఘనలు ఉన్నాయా? అనే అంశాలపై సంబంధిత అధికారులు రికార్డులు పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలి. ఆరోపణలు ఎదుర్కొంటున్న నిర్మాణాలపై విచారణ జరపకుండానే వాటిని అక్రమ నిర్మాణాలుగా నిర్ధారించడం సరికాదు. వాస్తవాలను అధికారికంగా నిర్ధారించి ప్రజలకు వెల్లడించాల్సిన బాధ్యత సంబంధిత శాఖదే.
కమిషనర్ స్పందిస్తారా?
కూకట్‌పల్లి జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై వస్తున్న ఫిర్యాదులన్నింటినీ ఉన్నతాధికారులు సమీక్షించాలి. ఫిర్యాదుల ఆధారంగా తనిఖీలు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఫిర్యాదుదారులకు చర్యల వివరాలను తెలియజేయడంతో పాటు, బాధ్యతలో నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే సంబంధిత అధికారుల పాత్రను కూడా పరిశీలించాలి. ప్రజలు ఫిర్యాదులు చేయడానికే పరిమితం కావాలా? వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం తన బాధ్యతను ఎప్పుడు నిర్వర్తిస్తుంది? కూకట్‌పల్లి జోన్‌లో అక్రమ నిర్మాణాలపై వస్తున్న ఆరోపణలకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్పందించి, సమగ్ర విచారణకు ఆదేశిస్తారా? ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను ప్రజల ముందుంచుతారా? అన్నది వేచి చూడాలి. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసిన ప్రజలకు న్యాయం జరిగే వరకు ఈ వ్యవహారంపై అధికారుల స్పందన, తదుపరి పరిణామాలు కీలకం. మరిన్ని ప్రాంతాల్లోని నిర్మాణాల వివరాలు, ఫిర్యాదులపై తదుపరి కథనంలో..

పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెంలో బైక్ ర్యాలీ

-150 మందికి హెల్మెట్ల పంపిణీ ప్రజలకు పలు అంశాలపై అవగాహన

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, 26, అక్టోబర్(వార్త సంధ్య) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా 150 మందికి హెల్మెట్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రజలతో మాట్లాడి విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు, దేశం మరియు ప్రజల రక్షణ కోసం వారు చేసిన సేవలను వివరించారు. పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. అదేవిధంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, యువతపై వాటి ప్రతికూల ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. నేరాల నియంత్రణ, ప్రజల భద్రత కోసం ఇళ్ల వద్ద, వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. అనంతరం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ నుంచి దుమ్ముగూడెం క్రాస్ రోడ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమరవీరుల త్యాగాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, సామాజిక బాధ్యతపై చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, భద్రాచలం సీఐ సట్ల రాజు, చర్ల సీఐ రాజు వర్మ, దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య, ఎస్సైలు జగన్మోహన్ చారి, శ్యాం ప్రసాద్, పోలీసు సిబ్బంది, టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు కండక్టర్‌ను బస్సులో నుంచి నెట్టివేసిన మహిళ అరెస్ట్

ఉమ్మడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, 26, అక్టోబర్ (వార్త సంధ్య) ఆదివారం ఆర్టీసీ బస్సులో టికెట్ తీసుకునే విషయంలో మహిళా ప్రయాణికురాలు బస్ కండక్టర్‌తో గొడవకు దిగింది. ఈ క్రమంలో మిట్టగూడెం సమీపంలో సదరు మహిళ కండక్టర్‌ను బస్సు నుంచి కిందకు నెట్టివేయడంతో, కండక్టర్ రోడ్డుపై పడిపోయారు. అదే సమయంలో బస్సు ఆమెపై నుంచి వెళ్లడంతో కాళ్లకు తీవ్ర రక్తగాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి బస్సు డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అశ్వాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో నిందితురాలు బానోత్ మౌనిక నివాసం మిట్టగూడెం, అశ్వాపురం, పోలీస్ స్టేషన్లో సోమవారం అరెస్టు చేసి మణుగూరు కోర్టులో హాజరుపరిచారు.

అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్

వార్త సంధ్య కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మోతీనగర్ డివిజన్, పీఆర్ నగర్‌లో ఉన్న రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిశెట్టి రఘు ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులతో కలిసి బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వామివారి ఆశీస్సులు పొందారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, వాటి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి రాఘవేందర్, సతీష్ గౌడ్, గోపాల్ చౌదరి, లక్ష్మయ్య, బుచయ్య, ఉపేందర్, గంట శ్రీను, ఇందర్‌జీత్ సింగ్, కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వార్తసంధ్య
www.vaarthasandhya.com

శ్రీశైల దేవస్థానంలో క్రమశిక్షణ చర్యలు.. ముగ్గురు సిబ్బంది సస్పెండ్

శ్రీశైలం, వార్త సంధ్య
శ్రీశైల దేవస్థానంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ముగ్గురు సిబ్బందిపై ఈవో ఎం. శ్రీనివాసరావు సోమవారం చర్యలు తీసుకున్నారు. ఇన్చార్జి డీఈ చంద్రశేఖర శాస్త్రి, ఏఈ జైపాల్ నాయక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్‌లను విధుల నుంచి తాత్కాలికంగా సస్పెండ్ చేశారు.
విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన కారణంగా ఈ ముగ్గురిపై సస్పెన్షన్ వేటు పడింది. దేవస్థానంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాల్సిన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించిన నేపథ్యంలో ఈవో ఈ నిర్ణయం తీసుకున్నారు.
దేవస్థాన పరిపాలనలో విధి నిర్వహణ, బాధ్యతల పట్ల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణించిన ఈవో చర్యలు చర్చనీయాంశంగా మారాయి. ఈ మేరకు ముగ్గురు సిబ్బందిని తాత్కాలికంగా విధుల నుంచి నిలుపుదల చేశారు.

వాల్మీకి జయంతి వేడుకల్లో బిజెపి నేత గుమ్మనూరు నారాయణ

గుంతకల్లు, అక్టోబరు26(వార్త సంధ్య

గుంతకల్లు పట్టణంలోని మోదినాబాద్‌లో సోమవారం వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేశారు. మోదినాబాద్‌కు చెందిన వాల్మీకి సామాజిక వర్గం ప్రతినిధుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆలూరు నియోజకవర్గ బీజేపీ బీఎల్ఓ-1 గుమ్మనూరు నారాయణ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేశారు .మహర్షి వాల్మీకి సేవలు స్మరణీయ మన్నారు .రామాయణ మహాకావ్యాన్ని రచించిన ఆదికవి మహర్షి వాల్మీకి భారతీయ సంస్కృతి, సాహిత్య చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించుకున్నారు. ఆయన జీవితం, బోధనలు, సాహిత్య సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వాల్మీకి జయంతి వేడుకలు మహర్షి ఆశయాలను స్మరించుకోవడంతోపాటు, సమాజంలో ఐక్యత, సోదరభావం, సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయి.
వాల్మీకి జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా మహర్షి వాల్మీకి పట్ల గౌరవాభిమానాలను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

27,28,28 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు

గుంతకల్లు, వార్త సంధ్య

ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఈనెల 27, 28, 29 తేదీల్లో గుంతకల్లు మున్సిపల్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేశామని ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ సిబ్బంది సౌకర్యార్థం పోస్టల్ బ్యాలెట్ కోసం కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. 27, 28, 29 తేదీల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తామని తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చేవారు తమ ఓటు గుర్తింపు కార్డు, ఎన్నికల విధుల కేటాయింపు ఉత్తర్వులు కాపీ చూపాల్సి ఉంటుందన్నారు. ఓటింగ్ ప్రక్రియలో పూర్తి గోప్యత పాటించేలా ప్రత్యేక కంపార్ట్మెంట్ ఏర్పాటు చేశామని తెలిపారు.

ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

-శిరివెళ్ల టిడిపి ఎంపీపీ అభ్యర్థి మేరువ చిన్న నరసింహా రెడ్డి దంపతులకు ఘన సన్మానం.

శిరివెళ్ళ వార్త సంధ్య

మండల పరిధిలోని కామినేని పల్లి గ్రామ పంచాయితీలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ మండల నేత, శిరివెళ్ల మండల ఎంపీపీ అభ్యర్థి, కామినేని పల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మెరువ చిన్న నరసింహారెడ్డి దంపతులు హాజరయ్యారు. వాల్మీకి మహర్షి దేవాలయంలో విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేరువ చిన్న నరసింహారెడ్డి దంపతులను గ్రామస్తులు వాల్మీక సంఘం ప్రతినిధులు ప్రజలు పట్టు శాలువలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా చిన్న నరసింహారెడ్డి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి అందించిన భారతీయ సంస్కృతి సాహితీ సాంప్రదాయాలు సమాజానికి మార్గదర్శకాలు అని కొనియాడారు. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం వల్ల మానవ విలువలు సత్యం ధర్మం నిజాయితీ కుటుంబ బంధాలు ఆదర్శవంతమైన జీవన విధానానికి బాటలు వేశాయని తెలియజేశారు. వాల్మీకి మహర్షి బోధించిన జీవిత ఆశయాలు ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వాల్మీకి సంఘం ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏంటి ఈ పనులు.. అధికారులకు బాధ్యత లేదా?

-ఫోర్జరీ ఆరోపణల మధ్య బార్ లైసెన్స్ రెన్యువల్స్!

-ట్రూత్ ల్యాబ్స్ నివేదికలు.. ఎఫ్ఐఆర్ నమోదైనా చర్యలేవీ? ఎక్సైజ్ శాఖ తీరుపై హైకోర్టును ఆశ్రయించిన యజమాని

వార్త సంధ్య । హైదరాబాద్, అక్టోబర్ 25(అనంచిన్ని వెంకటేశ్వరరావు, ప్రముఖ పరిశోధన పాత్రికేయులు):
ఫిర్యాదులు చేసినా స్పందించరా? పత్రాలపై ఫోర్జరీ ఆరోపణలు వచ్చినా పట్టించుకోరా? పోలీసు కేసు నమోదైన తర్వాతైనా విచారణ జరగదా? రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి పరిధిలోని ఎం.వి.ఆర్. బార్ అండ్ రెస్టారెంట్ లైసెన్స్ వ్యవహారం ఇప్పుడు ఈ ప్రశ్నలను లేవనెత్తుతోంది. అద్దె ఒప్పందాలపై తన సంతకాలను ఫోర్జరీ చేసి, వాటి ఆధారంగా బార్ లైసెన్స్ రెన్యువల్ చేయించుకున్నారని ప్రాంగణ యజమాని జెరిపేటి యాదగిరి ఆరోపిస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించినట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. తాను ఫిర్యాదులు చేసినప్పటికీ ఎక్సైజ్ అధికారులు తగిన చర్యలు తీసుకోలేదనేది ఆయన ప్రధాన అభ్యంతరం.

ఐదేళ్ల అద్దె ఒప్పందం.. ఆ తర్వాత ఏం జరిగింది?

యాదగిరి దాఖలు చేసిన రిట్ పిటిషన్ ప్రకారం, 2012లో బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహణ కోసం మారబోయిన సందీప్‌కు తనకు చెందిన ప్రాంగణాన్ని నెలకు రూ.40 వేల అద్దెకు ఇచ్చారు. 2012 నవంబర్ 28న కుదిరిన అద్దె ఒప్పందం ఐదేళ్ల కాలానికి మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. అయితే, 2014 మార్చి 1 తేదీతో మరో అద్దె ఒప్పందాన్ని తన సంతకం లేకుండానే సృష్టించి అధికారుల ముందు సమర్పించారని ఆరోపించారు. ఇదే వ్యవహారంలో 2017 జూలై 4 తేదీతో మరో అద్దె ఒప్పందం కూడా ఉన్నట్లు పిటిషనర్ పేర్కొన్నారు. ఈ పత్రాల ఆధారంగానే బార్ లైసెన్స్ రెన్యువల్స్ కొనసాగాయని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ పత్రాలు ఎలా రూపొందాయి? వాటి ఆధారంగా లైసెన్స్ మంజూరు లేదా రెన్యువల్ చేసే సమయంలో అధికారులు ఏయే రికార్డులను పరిశీలించారు? అనే అంశాలు విచారణలో తేలాల్సి ఉంది.

ట్రూత్ ల్యాబ్స్ నివేదికలు ఏం చెబుతున్నాయి?

పిటిషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం, 2014 మార్చి 1 తేదీతో ఉన్న అద్దె ఒప్పందంపై తన సంతకం లేదని ట్రూత్ ల్యాబ్స్ 2025 అక్టోబర్ 6న శాస్త్రీయ అభిప్రాయం ఇచ్చినట్లు యాదగిరి తెలిపారు. 2017 జూలై 4 తేదీతో ఉన్న మరో ఒప్పందంపైనా పరీక్షలు చేయించగా, దానిపై ఉన్న సంతకం కూడా తనది కాదని నివేదికలో పేర్కొన్నట్లు పిటిషన్‌లో ఆరోపించారు.
ఈ నివేదికలను పిటిషనర్ తన వాదనకు ఆధారాలుగా సమర్పించినట్లు తెలుస్తోంది. అయితే, ఆ నివేదికల పూర్తి వివరాలు, పరిశీలనకు ఉపయోగించిన అసలు పత్రాలు, వాటిపై దర్యాప్తు సంస్థల అభిప్రాయాలు స్వతంత్రంగా పరిశీలించాల్సి ఉంది. నివేదికల్లోని అభిప్రాయాల ఆధారంగా మాత్రమే నేరం నిర్ధారణ అయినట్లు భావించలేం.

ఫిర్యాదులు చేసినా ఎక్సైజ్ శాఖ స్పందించలేదా?

2025 జూలై 8న బార్ లైసెన్స్ రెన్యువల్ చేయవద్దని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు యాదగిరి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అనంతరం ట్రూత్ ల్యాబ్స్ నివేదికలను జతచేసి అదే ఏడాది అక్టోబర్ 13న ఎక్సైజ్ అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ ఫిర్యాదులు అందినట్లయితే వాటిని అధికారులు పరిశీలించారా? పరిశీలించినట్లయితే ఎలాంటి నిర్ణయం తీసుకున్నారు? లైసెన్స్ రెన్యువల్ ప్రక్రియలో వివాదాస్పదంగా పేర్కొన్న అద్దె ఒప్పందాలను పరిగణనలోకి తీసుకున్నారా? అనే ప్రశ్నలకు సమాధానాలు అవసరం. ఫిర్యాదు అందినంత మాత్రాన లైసెన్స్ ఆటోమేటిక్‌గా రద్దు కావాల్సిన అవసరం లేకపోయినా, ఆరోపణల తీవ్రతను బట్టి నిబంధనల ప్రకారం పరిశీలన జరిగిందా లేదా అనేది కీలకం.

ఎఫ్ఐఆర్ నమోదుతో మరింత ప్రాధాన్యం

పిటిషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం, 2025 నవంబర్ 15న చందానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎఫ్ఐఆర్ నంబర్ 1333/2025 నమోదైంది. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 318(4), 336(3), 340(2) కింద కేసు నమోదు చేసినట్లు పిటిషనర్ పేర్కొన్నారు.
అయితే, ఎఫ్ఐఆర్ నమోదు కావడం నేరం రుజువైనట్లు కాదు. దర్యాప్తులో పత్రాల అసలు స్వరూపం, వాటి వినియోగం, సంబంధిత వ్యక్తుల పాత్ర తేలాల్సి ఉంటుంది. అదే సమయంలో, వివాదాస్పద పత్రాల ఆధారంగా లైసెన్స్ రెన్యువల్ జరిగిందనే ఆరోపణలపై సంబంధిత శాఖ నిబంధనల ప్రకారం సమీక్ష చేపట్టిందా లేదా అన్నది ప్రజలకు తెలియాల్సిన అంశం.

హైకోర్టును ఆశ్రయించిన యాదగిరి

ఎక్సైజ్ అధికారుల నుంచి తగిన స్పందన రాలేదని పేర్కొంటూ యాదగిరి రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 కింద తెలంగాణ హైకోర్టును ఆశ్రయించినట్లు రిట్ పిటిషన్‌లో వివరించారు. బార్ లైసెన్స్ రద్దు, ఆరోపణలపై క్రిమినల్ చర్యలు, సంబంధిత వ్యక్తులపై తగిన చర్యలు, ఫిర్యాదులను పరిశీలించడంలో విఫలమైన అధికారుల వ్యవహారంపై విచారణ జరపాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు తీసుకున్న నిర్ణయం, ఎక్సైజ్ శాఖ సమర్పించిన వివరణ, పోలీసుల దర్యాప్తు పురోగతి వంటి వివరాలు అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా పరిశీలించాల్సి ఉంది. పిటిషనర్ ఆరోపణలకు సంబంధించి బార్ నిర్వహణదారుల, ఎక్సైజ్ శాఖ అధికారుల వివరణ కూడా కీలకమే.

అధికారులారా.. సమాధానం చెప్పాల్సిందే!
- ఫోర్జరీ జరిగిందని ఆరోపిస్తున్న అద్దె ఒప్పందాలపై ఎక్సైజ్ శాఖ ఎలాంటి పరిశీలన చేసింది?
- ట్రూత్ ల్యాబ్స్ నివేదికలను పరిశీలించి ఏదైనా విచారణ ప్రారంభించారా?
- ఫిర్యాదులు అందిన తర్వాత లైసెన్స్ రెన్యువల్ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నారు?
- ఎఫ్ఐఆర్ నమోదైన అనంతరం శాఖ తీసుకున్న చర్యలేమిటి?
- పిటిషనర్ ఫిర్యాదులపై నిర్ణయం తీసుకున్న అధికారులు ఎవరు? ఆ నిర్ణయానికి ఆధారాలేమిటి?

ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన ప్రభుత్వ శాఖలు ఇలాంటి వివాదాల్లో పారదర్శకంగా వ్యవహరించాలి. ఆరోపణలు నిజమైతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి; ఆరోపణల్లో వాస్తవం లేదని తేలితే అందుకు సంబంధించిన ఆధారాలను వెల్లడించాలి. ఫిర్యాదులు, శాస్త్రీయ నివేదికలు, పోలీసు కేసు ప్రస్తావన ఉన్న ఈ వ్యవహారంలో ఎక్సైజ్ శాఖ వాస్తవాలను ప్రజల ముందుంచుతుందా? హైకోర్టులో ఈ వివాదం ఎలాంటి మలుపు తీసుకుంటుంది? అన్నది వేచి చూడాలి.
గమనిక: ఈ కథనంలోని ఆరోపణలు పిటిషనర్ వాదనల ఆధారంగా రూపొందించబడ్డాయి. ఆరోపణలపై తుది నిర్ణయం దర్యాప్తు, న్యాయ ప్రక్రియలో తేలాల్సి ఉంది.

జెన్ జీ దెబ్బకు కూలిన మరో సర్కార్

-సెర్బియాలో దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ వూసిచ్ ఓటమిపాలు

-వీధుల్లో యువత సంబురాలు

బెల్‌గ్రేడ్:వార్త సంధ్య
విద్యార్థి ఉద్యమానికి మరో ప్రభుత్వం కుప్పకూలింది. సెర్బియాలో జరిగిన తాజా పార్లమెంటరీ ఎన్నికల్లో సంచలన రాజకీయ మార్పు చోటుచేసుకుంది. దేశాధ్యక్షుడు, రైట్ వింగ్ నేత అలెగ్జాండర్ వూసిచ్ తన ఓటమిని అంగీకరించడంతో, విద్యార్థి నాయకత్వంలోని 'స్టూడెంట్ లిస్ట్' ఉద్యమం విజయం సాధించింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే రాజధాని బెల్గ్రేడ్‌తో పాటు పలు నగరాల్లో వేలాది యువత, విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఘనంగా సంబురాలు చేసుకున్నారు.కార్లపై తిరుగుతూ, గట్టిగా హారన్లు కొడుతూ, పాటలు పాడుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో స్టూడెంట్ లిస్ట్ సుమారు 2.2

మిలియన్ల ఓట్లను(52శాతం ఓటు షేరింగ్) సాధించి, పార్లమెంట్‌లో 135 నుంచి 140 సీట్లను కైవసం చేసుకుని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. అలెగ్జాండర్ వూసిచ్‌కు చెందిన సెర్బియన్ ప్రొగ్రెసివ్ పార్టీ(ఎస్ఎన్ఎస్) సుమారు 1.7 మిలియన్ల ఓట్లను(32.3 శాతం) మాత్రమే సాధించి, దాదాపు 105 సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఎన్నికల ఫలితాల అనంతరం వూసిచ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు నిర్వహించిన సర్వేలను నమ్ముకుని, తాము ఓడిపోయామని బహిరంగంగా అంగీకరించారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన స్టూడెంట్ లిస్ట్‌కు యూరోపియన్ కమిషన్ అధ్యక్షుడు ఉర్సులా అభినందనలు తెలిపారు. మరోవైపు సంబురాల సమయంలో సెంట్రల్ బెల్‌గ్రేడ్‌లోని వూసిచ్ అనుచరులు గతంలో ఏర్పాటు చేసిన టెంట్లు, ఫెన్సింగ్‌లను ఆందోళనకారులు తొలగించి నిరసన తెలిపారు. కొన్నిచోట్ల యువకులు పోలీసు వాహనాలపై రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఏదేమైనా అవినీతికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం స్టూడెంట్ లిస్ట్ సాధించిన ఈ విజయం సెర్బియా రాజకీయాల్లో మైలురాయిగా నిలిచింది.

మాదిగల మహాగర్జన సభ వాయిదా.. డిసెంబర్‌లో నిర్వహణ

-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కేదాసి మోహన్ వెల్లడి

హైదరాబాద్, వార్త సంధ్య
ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అక్టోబర్ 28న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన మాదిగల మహాగర్జన సభ వాయిదా పడింది. ఈ సభను డిసెంబర్‌లో లక్షలాది మందితో అత్యంత భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కేదాసి మోహన్ తెలిపారు. ఎస్సీ సంక్షేమ పథకాల అమలు, దళితులకు దక్కాల్సిన వాటా సాధన లక్ష్యంగా ఈ మహాగర్జన సభను నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా సంస్థాగత నిర్మాణాలు ఇంకా పూర్తి కాకపోవడం, మండల, జిల్లా స్థాయి కమిటీల నియామక ప్రక్రియ కొనసాగుతుండటంతో పాటు రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉండటంతో గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడానికి

ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య సూచనల మేరకు రాష్ట్ర కమిటీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. డిసెంబర్‌లో నిర్వహించే మహాగర్జన సభ తేదీ, వేదిక వివరాలను త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. సభ విజయవంతానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే కృషి చేయాలని కేదాసి మోహన్ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో సంఘ నిర్మాణాలను పూర్తి చేసి, సభకు భారీగా ప్రజలను సమీకరించాలని కోరారు. ఈ సందర్భంగా మాదిగ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు మంచాల యాదగిరి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా మాదిగ యువసేన కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి, డిసెంబర్‌లో జరిగే మహాగర్జన సభకు యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట సంజీవ, ఈరగాళ్ల శంకర్, మంద ఎల్లయ్య, మంద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ హీరోయిన్ శ్రద్ధా దాస్ గ్లామర్ షో

నా బ్రెయిన్ వాడలేదు..

-సీత పాత్రపై సాయిపల్లవి ఇంట్రెస్టింగ్ కామెంట్స్

డ్యాన్సర్‌గా, నటిగా తమిళం, మలయాళంతోపాటు తెలుగులో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది సాయిపల్లవి. డైరెక్టర్ ఇచ్చిన పాత్రకు ప్రాణం పోయాలంటే సాయిపల్లవి తర్వాతే ఎవరైనా అని అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఓ వైపు గ్లామర్ రోల్స్ చేస్తూనే.. మరోవైపు నటనకు ఆస్కారమున్న సినిమాలు చేసే సాయిపల్లవి ప్రస్తుతం బాలీవుడ్ మాగ్నమ్ ఓపస్ ప్రాజెక్టు రామాయణలో సీతగా నటిస్తుందని తెలిసిందే.దర్శకుడు ఇచ్చిన ఏ రోల్ అయినా సరే తన మార్క్ యాక్టింగ్ ఉండేలా చూసుకుంటుంది సాయిపల్లవి. ఈ బ్యూటీ బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న కౌన్ బనేగా కరోర్‌పతి షోలో ఆసక్తికర కామెంట్స్ చేసింది. తాను రెగ్యులర్‌గా పోషించే పాత్రల కంటే భిన్నమైన వ్యక్తిత్వం ఉన్న సీత పాత్రను పోషించే అవకాశం రావడం గొప్ప బాధ్యత అని చెప్పింది సాయిపల్లవి. 'నేను పోషించిన ప్రతీ పాత్రకు నా వెర్షన్‌తోపాటు ఇన్‌పుట్స్ ఇచ్చేదాన్ని. కానీ సీత పాత్ర పోషిస్తున్న సమయంలో అంతటి పవిత్రమైన వ్యక్తిత్వం కలిగిన పాత్ర నుంచి నేనేం పొందగలనో అనే దాని గురించి మాత్రమే ఆలోచించాను. నేను నా బుర్రను (మెదడు) అస్సలు ఉపయోగించలేదు. నేను కేవలం సీతమ్మ ఆశీర్వాదాలు తీసుకొని ఆమె పాత్రను ఆకళింపు చేసుకున్నా'నంటూ చెప్పుకొచ్చింది. కౌన్ బనేగా కరోర్‌పతి షోలో సాయిపల్లవి చేసిన ఈ కామెంట్స్ సీతాదేవి పట్ల ఆమెకున్న గౌరవాన్ని చెప్పకనే చెబుతూనే.. మరోవైపు బిగ్ బీని ఇంప్రెస్ చేశాయి.

జనవరి 1న ప్రారంభం?



అగ్ర కథానాయకుడు రామ్‌చరణ్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందనున్న 'RC 17'(వర్కింగ్ టైటిల్) సినిమా ప్రారంభోత్సవం ఎప్పుడు? అనే విషయంపై గత కొన్ని రోజులుగా చర్చ నడుస్తూనే ఉన్నది. ఈ నెలలోనే సినిమా లాంఛనంగా మొదలవ్వనున్నదని నిర్మాతలే గతంలో చెప్పారు. అయితే.. తాజాగా చిత్ర నిర్మాతల్లో ఒకరైన మైత్రీ రవిశంకర్ 'RC 17' ప్రారంభోత్సవంపై క్లారిటీ ఇచ్చారు. నవంబర్ 1న ఘనంగా ఈ చిత్రం ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు.అంతేకాదు, ఆ రోజు నుంచే నిరవధికంగా చిత్రీకరణ మొదలవుతుందని ఆయన చెప్పారు. ఇక ఈ సినిమా కథ విషయానికొస్తే..స్టైలిష్ యాక్షన్, మాస్, లవ్ ఎంటర్‌టైనర్లతో వరుసపెట్టి సినిమాలు చేసిన డైరెక్టర్ సుకుమార్.. 'రంగస్థలం' నుంచి స్టైల్ మార్చారు. రూటెడ్ స్టోరీలతో ఆడియన్స్‌ని కట్టిపడేశారు. మళ్లీ ఇప్పుడు రామ్‌చరణ్ సినిమాతోనే ఆయన పంథా మార్చనున్నారు. రామ్‌చరణ్‌తో సుకుమార్ చేయనున్న ఈ సినిమా స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని తెలుస్తున్నది.సారా అర్జున్, ప్రీతి ముకుందన్ వీరిద్దరిలో ఎవరో ఒకర్ని ఇందులో కథానాయికగా ఎంపిక చేస్తారంటూ మొన్నటిదాకా వార్తలొచ్చాయి. ఇప్పుడు తాజాగా 'సయారా' ఫేం అనీత్ పడ్డా పేరు బలంగా వినిపిస్తున్నది. ఈ సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు తెలియాల్సివుంది.

నచ్చకపోతే నో' చెప్పేస్తా!

నో చెప్పడం చేతకాని వారు జీవితంలో ఎదగలేరని ఆలస్యంగా తెలుసుకున్నాను అంటున్నది మలయాళ మందారం అనుపమ పరమేశ్వరన్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'చిన్నప్పట్నుంచీ కుటుంబ బాధ్యతల్ని నెరవేర్చడమే కర్తవ్యంగా భావించా. నా వల్ల కుటుంబం ఇబ్బందులు పడకూడదనే భయమే నాలో ఎప్పుడూ ఉండేది. ఇలా చాలాకాలం నాకోసం నేను బతకడం మర్చిపోయా.ఒత్తిడిని భరించడం వల్ల మానసిక ఆరోగ్యం పాడైంది. కొలిమిలో కాలితే తప్ప బంగారానికి వన్నె రాదంటారు. అలాగే.. నా జీవితంలో ఎదురైన కొన్ని అనుభవాలు నాలో మార్పును తెచ్చాయి. ఇప్పుడు కేవలం నాకోసం నేను బతుకుతున్నా. ఇన్నాళ్లూ ఇతరులకు 'నో' చెప్పలేక బాధపడ్డాను. ఇప్పుడు నిర్మొహమాటంగా 'నో' చెప్పేస్తున్నా. ఈ మార్పు వల్ల నా మనసిక ప్రశాంతత మెరుగుపడింది' అంటూ చెప్పుకొచ్చింది అనుపమ పరమేశ్వరన్.

విజయ్‌ను 100 కాదు.. 1000 సార్లు ప్రపోజ్ చేస్తా..

ట్రోలర్లకు రష్మిక గట్టి సమాధానం!



నటి రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ గురించి సోషల్ మీడియాలో ఇటీవల జరుగుతున్న చర్చ మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా వీరిద్దరూ కలిసి పాల్గొన్న 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో రష్మిక చేసిన వ్యాఖ్యలు నెట్టింట చర్చకు దారితీశాయి. విజయ్‌ను పెళ్లి చేసుకోవడానికి తాను అతడికి వందసార్లు ప్రపోజ్ చేసినట్లు ఆమె సరదాగా చెప్పడంతో కొందరు నెటిజన్లు విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో రష్మిక సోషల్ మీడియాలో సుదీర్ఘమైన పోస్ట్ పెట్టి తన అభిప్రాయాలను వెల్లడించారు. తమ బంధం గురించి అసలు విషయం ఏమిటో వివరించే ప్రయత్నం చేశారు.తన గురించి, విజయ్ గురించి ఇంటర్నెట్‌లో జరుగుతున్న చర్చపై రష్మిక స్పందించారు. సాధారణంగా ఇలాంటి విషయాలపై తాను స్పందించనని, ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉంటుందని పేర్కొన్నారు. ఇతరుల అభిప్రాయాలను చదివి, విషయాలను మరో కోణంలో అర్థం చేసుకోవడానికి కూడా ప్రయత్నిస్తానని తెలిపారు. అయితే తమ ఇంటర్వ్యూపై ప్రస్తుతం జరుగుతున్న చర్చ అభిప్రాయాల వ్యక్తీకరణలా కాకుండా, కోపాన్ని వెళ్లగక్కడానికి ఒకరిని లక్ష్యంగా చేసుకున్నట్లుగా అనిపిస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అసలు విషయం పక్కదారి పట్టిందని, తమ మాటలను కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుగా అర్థం చేసుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. విజయ్‌కు వందసార్లు ప్రపోజ్ చేశానన్న వ్యాఖ్యపై వస్తున్న విమర్శలకు రష్మిక తనదైన శైలిలో సమాధానమిచ్చారు. తమ బంధంలో ఎన్ని సార్లు ప్రపోజ్ చేశామన్నది, ఎంత సమయం తీసుకున్నామన్నది ముఖ్యమైన విషయం కాదని స్పష్టం చేశారు. ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి, తమ జీవితంలో కలిసి ముందుకు సాగాలనే నిర్ణయానికి రావడానికి తగినంత సమయం తీసుకున్నామని వివరించారు. పెళ్లి అంటే కేవలం ప్రపోజ్ చేయడం, మోకాళ్లపై కూర్చోవడం లేదా వేలికి ఉంగరం తొడగడం మాత్రమే కాదని రష్మిక పేర్కొన్నారు. కలిసి ఒక జీవితాన్ని, భవిష్యత్తును నిర్మించుకోవడమే తమకు ముఖ్యమని చెప్పారు. తనకు ఏం కావాలో నిర్ణయించుకునే హక్కు తనకు ఉన్నట్లే, విజయ్‌కు కూడా తన నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ ఉందని తెలిపారు. విజయ్‌ను తాను ఎంతో ప్రేమిస్తున్నానని చెబుతూ, అవసరమైతే వందసార్లు కాదు.. వెయ్యిసార్లు కూడా ప్రపోజ్ చేస్తానని రష్మిక పేర్కొన్నారు. తన జీవితంలో విజయ్‌కు ఉన్న ప్రత్యేక స్థానాన్ని మరోసారి తెలియజేశారు. తనకు ఉచితంగా సలహాలు ఇస్తూ, తన గురించి ఆందోళన చెందుతున్నట్లు చెబుతున్న వారికి కూడా రష్మిక సమాధానమిచ్చారు. తాను కష్టాల్లో ఉన్నప్పుడు తనకు అండగా నిలిచింది విజయ్ మాత్రమేనని పేర్కొన్నారు. ప్రస్తుతం తన జీవితంలో ఎంతో సంతోషంగా ఉన్నానని, ఆ ఆనందం తన ముఖంలో, నటనలో, సినిమాల్లోనూ కనిపిస్తుందని తెలిపారు. తన జీవితం గురించి తాను చెప్పే మాటలను నమ్మకుండా, ఇంటర్నెట్‌లో ప్రచారమయ్యే కల్పిత కథనాలు, నకిలీ చిత్రాలు, అసత్య ప్రచారాలను కొందరు నమ్మడం బాధ కలిగిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.